సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శనివారం 16, డిసెంబర్ 2023 పేజీలు - 8

# ప్రభుత్వ విప్‌గా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఎన్నికయ్యారు. ఆయనతో పాటు మరో ముగ్గురు ఎమ్మెల్యేలను విప్ లుగా అపాయింట్ అయ్యారు. ఈ మేరకు శుక్రవారం గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్, ప్రభుత్వ విప్‌లను అపాయింట్ చేశారు. దీనికి సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వం వెల్లడించింది. ప్రభుత్వ విప్‌లుగా నియామకం కావడంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ శాఖమంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యతో పాటు, మరో ముగ్గురు విప్‌లను కలిసి శాలువతో సన్మానించి అభినందనలు తెలిపారు.

# శాసనసభ అభ్యర్థుల ఖర్చుల వివరాలు ఈ నెల 27 లోగా సమర్పించాలి

## అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్





నల్లగొండ జిల్లా బ్యూరో

రాష్ట్ర శాసన సభ సాధారణ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థుల ఖర్చుల వివ రాలు డిసెం బర్ 27వ తేదీ లోగా సమర్పిం చాలని అదనపు కలెక్టర్ జె.శ్రీని వాస్ రిటర్నింగ్ అధికా రులను, సహాయ వ్యయ పర్య వేక్షణ అధికారులను ఆదేశిం చారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రిటటర్నింగ్ అధికారులు, సహాయ వ్యయ పర్యవేక్షణ అదికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సాధారణ ఎన్నికల నిర్వహణలో భాగం గా పోటీ చేసిన అభ్యర్థుల ప్రతి రోజు నిర్వహించిన అకౌంట్స్ రిజిస్టర్లు, క్యాష్ రిజిస్టర్లు, బ్యాంక్ రిపోర్ట్స్, అనెక్సర్‌లను వెంటనే పూర్తి చేయాలన్నారు. ప్రొఫార్మాలలో నింపే విధానాన్ని రిటర్నింగ్ అధికారులు, సహాయ వ్యయ పర్యవేక్షణ అధికారులు స్వయంగా పర్యవేక్షించాలన్నారు. ఎందుకంటే ఎలక్షన్ కమిషన్ వెబ్సైట్లో ఎన్కోర్ ద్వారా సంబంధిత డాటాను నమోదు చేయాల్సి ఉంటుందని ఆయన వివరించారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి ఆర్.కిరణ్ కుమార్, రిటర్నింగ్ ఆఫీసర్లు రవి, చెన్నయ్య, శ్రీరాములు, దామోదర్ పాల్గొన్నారు.

# భూమి అక్రమ క్రమబద్ధీకరణ పై నేడే విచారణ.... !

**జీవో.59 పేరుతో జర్నలిస్టుల ముసుగులో భూమి క్రమబద్ధీకరణ**

**జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో విచారణ**

**రెవిన్యూ శాఖ నిర్లక్ష్యంతో ప్రభుత్వ భూమి మాయం**

**బహిరంగ మార్కెట్లో కోట్ల రూపాయల పై మాటే**

**పట్టించుకోని సంబంధిత అధికారులు**





నల్లగొండ జిల్లా బ్యూరో

జిల్లా కేంద్రంలో జర్నలిస్టుల ముసుగులో 59 జీవో నియమాలను తుంగలో తొక్కి ప్రభుత్వ భూమిని కాజేసిన జర్నలిస్టుల, సంబంధిత అధికారులపై జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ శనివారం విచారణ చేపట్టనున్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల విషయంలో పెద్దన్న పాత్ర పోషించేందుకు వెళ్లి తమ సొంత ప్రయోజనం చూసుకొని పలువురు జర్నలిస్టులకు అన్యాయం చేశారని నల్లగొండ హౌసింగ్ సొసైటీ, టియూడబ్ల్యూ, ఐజెయు, టియుడబ్ల్యూ 143 యూనియన్ల ఆధ్వర్యంలో భూకుంభ కోణంపై విచారణ చేపట్టాలని అసెంబ్లీ ఎన్నికల ముందు జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేయగా ఎన్నికల నిర్వహణలో నిమగ్నమైనందున కొంత ఆలస్యం జరిగింది. తిరిగి నేడు 11 మంది జర్నలిస్టుల, అధికారుల పై విచారణ చేపట్టనున్నారు. నల్లగొండ పట్టణంలోని గొల్లగూడ రెవిన్యూ పరిధిలోని సర్వే నెం.370, 371లో కొంత మందికి మిగతా 2లో

# బంజారా జాతికి చెందిన ఎమ్మెల్యేకు మంత్రివర్గంలో స్దానం కల్పించాలి

## – సంతోష్ నాయక్



భువనగిరిటౌన్, మేజర్‌న్యూస్ ః తెలంగాణ రాష్ట్రం ఏర్పాడిన తరువాత తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన పార్టీ కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సందర్భంగా మంత్రి వర్గంలో బంజారా జాతి ఎమ్మెల్యేకు మంత్రి వర్గంలో స్దానం కల్పించాలని లంబడి హక్కుల పోరాట సమితి డిమాండ్ అని యాదాద్రిభువనగిరి జిల్లా అధ్యక్షులు భూక్యా సంతోష్ నాయక్ కోరారు. ఈ సందర్భంగా మాటలాడుతు కాంగ్రేస్ ప్రభుత్వం అంటేనే గిరిజనులకు అపారమైన అభిమానం అని అందుకు ఇందిరా గాంధీ చూపిన చొరువ మరువలేనిది అని అన్నారు. అందుకు ఇందిరమ్మ పాలనగా చెప్పుకుంటున్న తెలంగాణ రాష్ట్రంలో ఒక్క బంజారా కు మంత్రి పదవిని ఇవ్వాలని 45 లక్షల గిరిజనుల ఆత్మగౌరవాన్ని కాపాడిన వారమౌతారని తెల్పారు. రాష్ట్రంలో 10శాతం గిరిజనులు ఉన్నారని, అందులో 7.2 లంబాడిలు ఉన్నారని, ఒక్కరికి మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర నాయకులు రవి నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా నాయకులు ప్రవీణ్ నాయక్, సురేష్ నాయక్, రమేష్ నాయక్, మండల అధ్యక్షులు వెంకటేష్ పాల్గొన్నారు.

# బీర్ల ఐలయ్యను సన్మానించిన ఆటో కార్మికులు

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : శుక్రవారం యాదగిరిగుట్ట కొండపైకి నడుచు ఆటో కార్మికులు ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే భీర్ల ఐలయ్యని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఐలయ్య స్పందించి త్వరలోనే మీ ఆటోలు కొండపైకి ఎక్కే విధంగా చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఐలయ్య హామీ ఇవ్వడంతో ఆనందంలో ఆటో డ్రైవర్లు అలాగే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు ఆటో యూనియన్ స్టిక్కర్‌ని ఆవిష్కరించిన టౌన్ అధ్యక్షులు బంధారపు బిక్షపతి గౌడ్, గుండ్లపల్లి భరత్ గౌడ్ ముక్కర్ల మల్లేష్ యాదవ్, ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు గుండు నరసింహ గౌడ్, కేకేసి అధ్యక్షులు బాలరాజ్, అధ్యక్షులు గడ్డమీది దేవేందర్ గౌడ్, సత్యనారాయణ యాదవ్, మన్సూర్ పాషా, దొమ్మాట శేఖర్, ఎల్లా గౌడ్, అశోక్, సుధాకర్, సమ్మయ్య, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



# అయ్యప్ప భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసిన చెరుకు శివయ్య



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని సుంకిశాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు చెరుకు శివయ్య గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం అయ్యప్ప స్వాములకు భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు గంగాపురం రాములు స్వామి, మురళి స్వామి నరసింహస్వామి అయ్యప్ప స్వాములు భక్తులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కుంభంను కలిసిన వలిగొండ మండల ఉప సర్పంచ్‌లు



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు మెట్టు కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి మండల ప్రధాన కార్యదర్శి మంగళారపు వెంకట్ రెడ్డి గణేష్ రెడ్డి ఉపాధ్యక్షులు శివరాత్రి సాయిలు సభ్యులు చుక్క ముత్యాలు కందుల నరేష్ వడ్లకొండ నరసింహ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డిని కలిసిన మత్స్యాద్రి ఈవో అర్చకులు



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో కొలువైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం గుట్ట ఈవో మోహన్ బాబు ఆలయ అర్చకులు శుక్రవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ఎమ్మెల్యే నివాసంలో భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వక కలిసి బొకే అందజేసి శాలువా కప్పి సన్మానం చేశారు అనంతరం ఎమ్మెల్యే దంపతులను అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించి శ్రీలక్ష్మీనరసింహస్వామి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి, నాయకులు కుంభం సాగర్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, గరిసె రవి, గణేష్ రెడ్డి, ఆలయ అర్చకులు ఆలయ సిబ్బంది రాగిరి పాడు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన మొగిలి పాక కాంగ్రెస్ నాయకులు



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని మొగిలిపాక గ్రామానికి చెందిన డాక్టర్ ముద్దసాని రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ఎమ్మెల్యే నివాసంలో మొగిలి పాక కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి శాలువా కప్పి సన్మానం చేసి అనంతరం ఎమ్మెల్యే దంపతులకు శ్రీ వెంకటేశ్వర స్వామి ఫోటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో మొగిలిపాక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మామిడి సత్తిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు పబ్బు ఎల్లయ్య గౌడ్, యుగంధర్ రెడ్డి, సతీష్, ముద్దసాని నవీన్ రెడ్డి, జై సింహారెడ్డి, రచ్చ యాదగిరి, వెంకటాపురం, నరేష్ రెడ్డి, మందడి శ్రీనివాస్ రెడ్డి, మొగిలిపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి, ఎమ్మెల్యేలకు అభినందనలు

## మారేపల్లి మల్లారెడ్డి ప్రముఖ విద్యావేత్త



రామన్నపేట, మేజర్‌న్యూస్ : రోడ్డు భవనాలు సీనీమా అటో గ్రాఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, నకరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం లకు, మండలంలోని కొమ్మాయి గుడం గ్రామానికి చెందిన ప్రముఖ విద్యావేత్త, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మారేపల్లి మాల్లారెడ్డి అభినందనలు తెలిపారు. ఇటీవల రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కాం గ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించారని, మారేపల్లి మాల్లారెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను అమలు చేస్తుందని, రాష్ట్ర ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని, ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అత్యధికంగా ఓట్లు వేసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో వచ్చినందుకు ప్రజలకు, మారేపల్లి మాల్లారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

***స్పీకర్ గడ్డం ప్రసాద్ కూమార్‌కు అభినందనలు***

***తాటిపాముల శేఖర్‌గౌడ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి***

నూతనంగా కోలుదిరిన కాంగ్రెస్ ప్రభుత్వంలో తెలంగాణ అసెంబ్లీ 3వ స్పీకర్‌గా ఎన్నికైన గడ్డం ప్రసాద్ కూమార్‌కు, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి తిటిపాముల శేఖర్ గౌడ్ అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వేర్వేరు స్తుందని, ప్రజలు కాంగ్రెస్ పార్టీ అత్యధికంగా ఓట్లు వేసి గెలిపించిందుకు,తాటిపాముల శేఖర్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

# భూమి అక్రమ క్రమబద్ధీకరణ పై నేడే విచారణ.... !

(మొదటిపేజీ తరువాయి)

రెవిన్యూ, మున్సిపల్ అధికారులు గత 13 సంవత్సరాలుగా ఆయా సర్వే నెంబర్లో నివాసం ఉంటున్నట్లు తప్పుడు ధ్రువీకరణ పత్రాలు సృష్టించి, మున్సిపల్, రెవిన్యూ అధికారుల సహకారంతో, రాజకీయ నాయకుల ఆదేశాలకు తలొగ్గి ఇంటి స్థలాలను కేటాయించు కున్నారని, దీని పై సమగ్ర విచారణ జరిపి అర్హులైన జర్నలిస్టులందరికి న్యాయం చేయాలని హౌసింగ్ సొసైటీ, వివిధ సంఘాల జర్నలిస్టులు జిల్లా కలెక్టరుకు వినతి పత్రం ఇచ్చిన విషయం తెలిసిందే. జీవో నెం. 59 ద్వారా జర్నలిస్టుల ముసుగులో సుమారు కోట్ల రూపాయల ప్రభుత్వ భూమిని క్రమబ ద్ధీకరణ చేసుకొని జిల్లా కేంద్రంలోని 200 మంది జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు జర్నలిస్టులు విజ్ఞప్తి చేస్తున్నారు. అక్రమంగా క్రమబ ద్ధీకరణ చేసుకున్న జర్నలిస్టులు ఆ స్థలంలో ఎలాంటి నిర్మాణం చేయకుండానే ఇంటి నెంబర్ పొందారని తప్పుడు క్రమబద్ధీకరణపై విచారణ జరిపి రద్దు చేయాలని పలువురు జర్నలిస్టులు కోరుతున్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రోద్భలంతో ఈనాడు, సాక్షి, ఆంధ్రజ్యోతి, నమస్తే తెలంగాణ, టీ న్యూస్, వెలుగు, యూట్యూబ్ ఛానల్లతోపాటు పలువురు జర్నలిస్టులు తమ సొంత ప్రయోజనం చేకూర్చుకొని ఏండ్ల తరబడి పనిచేస్తున్న జర్నలిస్టుల పొట్ట కొట్టిన వారిపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకొని అక్రమ క్రమబద్ధీకరణ చేసిన భూమిని రద్దు చేయాలని జర్నలిస్టు సంఘాలు ముక్త కంఠంతో జిల్లా కలెక్టరుకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# బెల్టు షాపులను ఎత్తివేయడం హర్షనియం



రామన్నపేట, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా బెల్టు షాపులను ఎత్తివేస్తామని ప్రకటించడం హర్షనియమని, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బావండ్లపల్లి బాలరాజు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు, బెల్టు షాపుల వలన యువత వ్యసనానికి అలవాటు పడి కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయని బెల్టు షాపులు పూర్తిగా రద్దు చేస్తామని అనడం సంతోషకరమైన విషయమని, అదేవిధంగా గౌడ వృత్తిని కూడా ప్రోత్సహించినట్లు అవుతుందని, బావండ్లపల్లి బాలరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కూనూరు మల్లేశం, పులిబిక్షం, ఎర్ర రవీందర్, మండల నాయకులు మునుకుంట్ల లేనిన్, తూర్పునూరు శ్రీనివాస్, జహంగీర్, పొలగోని నరసింహ, కనకయ్య పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావడమే లక్ష్యంగా పని చేయాలి



మోత్కూర్, మేజర్‌న్యూస్ ః కేంద్రంలో గత 2 సార్లు మోడీ సుస్థిర పాలన కొనసాగిస్తున్నారని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావడమే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు పి వి శ్యామ్ సుందర్ రావు అన్నారు. మోత్కూర్ ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ స్వచ్ఛమైన పాలన కేవలం ప్రధాని మోడీతోనే సాధ్యమౌతుందని అన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం కనీసం పేదలకు రేషన్ కార్డులు కూడా మంజూరు చేయలేదని, అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి ఆశించిన ఫలితాలు రానప్పటికి ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజల పక్షాన కొనసాగుతామన్నారు. భువనగిరి పార్లమెంట్ టిక్కెట్ ఎవ్వరికి ఇచ్చిన వారి గెలుపుకోసం ఇప్పటి నుండే కార్యకర్తలు మోడీ పథకాలపై విస్తృత ప్రచారం చేపట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో 16 ఎంపీ స్థానాలు బీజేపీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో బునాదిగాని కాల్వను నిర్లక్ష్యంగా వదిలేశారని, సాగు నీటి కోసం మూసీ నీరు కాకుండా గోదావరి జలాలు అనుసంధానం చేయాలని కోరారు. హైదరాబాద్ లో మూసీ ప్రక్షాళన కోసం ప్రత్యేకంగా బోర్డ్ ఏర్పాటుకు బీజీపీ కృషి చేస్తుందన్నారు. జి ఎస్ టి, పన్నుల వసూలు తోనే దేశంలో మోడీ హై వేలు, పరిశ్ర మలు, ఫ్లై ఓవర్ లు, మెట్రో రైలు, పలురకాల అభివృద్ధి పనులు చే పట్టారని, హ్యాట్రిక్ సి ఎం గా మోడీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. హామీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మెడలుఉ వంచి ప్రజల పక్షాన ఎన్నికల హామీల అమలుకు పోరాటం చేస్తామన్నారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జి కడియం రామచంద్రయ్య, పోతంశెట్టి రవీందర్, సి ఎన్ రెడ్డి, పిట్టల అశోక్, కొణతం నాగార్జున రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గౌరు శ్రీనివాస్ గుప్తా, మున్సిపల్, మండల అధ్యక్షులు పోచం సోమయ్య, మహేష్, రాధారపు మల్లేష్, మత్స్యగిరి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేంద్రియ విద్యాలయ 60వ దినోత్సవ వేడుకలు

భువనగిరికలెక్టరేట్ మేజర్‌న్యూస్ఃకేంద్రియ విద్యాలయం ఏర్పాటు జరిగి నేటికి 60 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భువనగిరి పట్టణంలోని కేంద్రియ విద్యాలయంలో విద్యార్థులచే ఘనంగా ఆటపాటలతో నిర్వహించారు. అదేవిదంగా పేరెంట్స్ డే నుకూడ ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఆట పాటలతో ఆహూతులను ఆలరింప చేసారు. ఈ కార్యక్రమములో పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రమౌళి సూల్క్ గురించి వివరించారు. పిల్లల పెంపకంలో గ్రాండ్ పెరెంట్స్ యెక్క ప్రాముఖ్యతను వివరించారు.

# భర్తను హత్య చేసిన భార్య, కొడుకు

## దర్యాప్తు చేస్తున్న నాంపల్లి సీఐ నవీన్ కుమార్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా చింతపల్లి మండలంలో దారుణం చోటుచేసుకుంది. గాసిరాం తండాకు చెందిన రామావత్ రవీందర్ నాయక్ (48) అనే వ్యక్తిని అతడి భార్య మంగి, కొడుకు శశి కలిసి కర్ర, గొడ్డలితో నరికి చంపారు. మద్యానికి బానిసైన తమను వేధిస్తున్నాడని అందుకే ఈ ఘాతుకానికి పాల్పడినట్లు వారు తెలిపారు. ఫిర్యాదిరాలైన కొర్ర నిఖిత యొక్క ఫిర్యాదు మేరకు రమావత్ మంగి, రమావత్ శశి కుమార్ పైన హత్య నేరం క్రింద చింతపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయినది. ఈ కేసును నాంపల్లి సిఐ ఏ.నవీన్ కుమార్ దర్యాప్తు చేయుచున్నారు.

# రాజీ మార్గమే రాజ మార్గం

## ★ ఈ నెల 30న జరిగే లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

## ★ సూర్యాపేట జిల్లా రెండవ అదనపు న్యాయమూర్తి అమరావతి...





హుజూర్‌నగర్, మేజర్‌న్యూస్: రాజీ మార్గమే రాజ మార్గమని ఈ నెల 30వ తేదీన జరగబోయే జాతీయ మెగా లోక్ అదాలత్ విజయవంతం చేయాలని రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి అమరావతి అన్నారు. శుక్రవారం పట్టణంలోని కోర్టు హాలులో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ హుజూర్‌నగర్ న్యాయస్థానం నుండి గతంలో జరిగిన లోక్ అదాలత్ లో అత్యధికంగా కేసులు రాజీ కావడానికి ప్రతి ఒక్కరూ  సహకరించాలని అలాగే ఈ నెల 30న జరిగే లోక్ అదాలత్ లో రాజీ కుదుర్చుటకు సహకరించాలన్నారు. రాజీ చేసుకోవడానికి అనుకూలమైన మద్యం తాగి వాహనాలు నడపడం, జూదం ఆడుతూ పట్టుబడటం, రోడ్డు ప్రమాద కేసులు, వివాదాలు, కుటుంబ వివాద కేసులు లాంటి క్రిమినల్ కేసులు 9345, ఆస్తికి సంబంధించిన వివాదాల సివిల్ కేసులు 3495 ఇక్కడి రెండవ అదనపు జిల్లా న్యాయస్థానం, సీనియర్ సివిల్ జడ్జి, జూనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానాలలో పెండింగ్ లో ఉన్నాయని ఈ కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకునే విధంగా కక్షిదారులను చైతన్యవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాం కుమార్, జూనియర్ సివిల్ జడ్జి మారుతీ ప్రసాద్, న్యాయవాదులు జక్కుల నాగేశ్వరరావు, కాల్వ శ్రీనివాస రావు, సుంకరి ప్రదీప్తి, కోలా రమాదేవి, శ్రీనివాసుల రేణుకా దేవి, నట్టే సత్యనారాయణ, కొట్టు సురేష్, వట్టికూటి అంజయ్య, ఏడు మండలాల ఎస్ఐలు, కోదాడ రూరల్ సి.ఐ రామకృష్ణారెడ్డి, కోర్టు సిబ్బంది శ్యాం కుమార్, సుశీల తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

## సిఐటియు నాయకులు ఎస్కే యూకూబ్ డిమాండ్



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : గరిడేపల్లి మండలంలో ఎమ్మెస్ భవన్ లో మధ్యాహ్న భోజన కార్మికుల జనరల్ బాడీ సమావేశం వెంకటరమణ అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయు నాయకులు యాకూబ్ మాట్లాడుతూ గత ఆరు నెలలుగా ఏజెన్సీలో బిల్లులు పెండింగ్లో ఉన్నాయని, ఎంఈఓ చత్రు నాయక్ కలవగా అన్ని ఎస్టీలో జమ చేశామని చెబుతున్నారు. కార్మికులకు మాత్రం బిల్లులతో పాటు వేతనాలు కూడా పెండింగ్లో ఉన్నాయని నూతన ప్రభుత్వమైనా ఆలోచించి వెంటనే బిల్లులు వచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని యాకూబ్ కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామినీ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని ఈ ఏజెన్సీలు మంచి పౌష్టికాహారంతో పిల్లలకు వంట  చేస్తున్నారని మెనూ చార్జీలు కూడా పెంచాలని యాకూబ్ అన్నారు. వెంటనే పాత బిల్లులు చెల్లిస్తూ ఇచ్చిన హామీ ప్రకారం పదివేల రూపాయల గౌరవ వేతనం చేయాలని యాకూబ్ డిమాండ్ చేశారు. నాగమణి, సైదమ్మ, విజయ, నాగేంద్ర, లక్ష్మి, మంగమ్మ, భవాని పాల్గొన్నారు.

# బీసీ ఎమ్మెల్యేలకు ప్రభుత్వ విప్‌లుగా అవకాశం కల్పించడం పట్ల హర్షం



మోత్కూర్, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం విప్‌లుగా బహుజన, వెనుకబడిన కులాల వారికి అవకాశం కల్పించడం పట్ల బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం హర్షం వ్యక్తం చాశారు. ఆలేరు, వేములవాడ, ధర్మపురి, డోర్నకల్ నియోజకవర్గాల నుంచి ఎన్నికైన ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, ఆది శ్రీనివాస్, అడ్లూరి లక్ష్మణ్, రామచందర్ నాయక్ లకు అవకాశం కల్పించడం సంతోషదాయకమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో భర్తీ చేసే మంత్రి వర్గం విస్తరణ, కార్పోరేషన్ పదవులలో జనాభా దామాషా ప్రకారం భర్తీ చేయాలని కోరారు.

# 2023 క్రిస్మస్ వేడుకల సందర్భంగా ముందస్తు సమావేశం

భువనగిరిటౌన్  మేజర్‌న్యూస్:ప్రతి సంవత్సరం క్రిస్మస్ వేడుకలను పేద క్రిస్టియన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే క్రిస్మస్ వేడుకలను,ఈ సంవత్సరం కూడ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశాల మేరకు యాదాద్రిభువనగిరి జిల్లా మైనార్టీ శాఖ అధికారి యాదయ్య ఆద్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంనకు జిల్లాలోని రోమాన్ క్యాథలిక్ ఫాదర్స్,సభ్యులు మరియు పాస్టర్లు పాల్గొని ఒక కమీటిని ఏర్పాటు చేసుకున్నారు.అధ్యక్షులుగా  ఫాదర్.శౌరిబాబు,ప్రదాన కార్యదర్శిగా రెవరెండ్ పిన్నింటి స్టాన్లీ,కోశాధికారిగా రెవరెండ్ డానియోల్,సభ్యులుగా చిన్నాబత్తిని ఆరోగ్యం, కిరణ్,శౌరీ,సుదర్శన్‌లను  ఎన్నుకున్నారు.అదేవిదంగా గౌరవ అధ్యక్షులు రెవరెండ్ పిన్నింటి  స్వామిదాస్,రెవరెండ్  పాల్,రెవరెండ్  జాన్సన్,ప్రసాదరావు,గౌరవ సలహదారులుగా రెవరెండ్ దినకర్ ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో  వివిధ చర్చీలకు సంబందించిన పాధర్‌లు,పాస్టర్లు,సంఘం సభ్యులు మరియు జిల్లా మైనార్టీ శాఖ అధికారి మజీద్ పాల్గోన్నారు.

# గడ్డు పరిస్థితి

తిప్పర్తి, మేజర్‌న్యూస్ : దేశ ఆర్థిక వ్యవస్థ మరింత గడ్డుపరిస్థితిని ఎదుర్కొంటున్నది. కార్పొరేట్లకు ఉద్దీపన వంటి ప్యాకేజీలు ప్రకటించినా ఇప్పట్లో ఎగబాకే సూచనలు కనిపించడం లేదు. రెండురోజులకత్రం వెల్లడైన అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ(ఐఎంఎఫ్) నివేదికలో భారత్ ఆర్థిక వ్యవస్థ తాము ఊహించిన దానికంటే ఎక్కువగా మందగించిందని తేల్చింది. తాజాగా భారతీయ రిజర్వు బ్యాంక్(ఆర్‌బీఐ) గవర్నర్ శక్తికాంతదాస్ కూడా ఆర్థిక సంక్షోభం ఇంతగా దిగజారుతుందని తాను అనుకోలేదని అన్నారు. అంటే సంక్షోభ తీవ్రత ఎంత ఆందోళనగా ఉందన్నది తెలుస్తోంది. ఇక ఈ పరిస్థితిని చక్కదిద్దడం తనవల్ల కాదన్న అభిప్రాయానికి దాస్ వచ్చేశారు. వాస్తవానికి వృాఎద్ధిరేటు ఐదు శాతానికి పడిపోవడం ఆశ్చర్యంగా ఉందని శక్తికాంతదాస్ నోటివెంట అలాంటి మాటలు రావడాన్ని బీజేపీ పెద్దలు ఊహించి ఉండరు. ఎందుకంటే ఏరికోరి శక్తికాంతదాస్‌ను ఆర్‌బీఐ గవర్నర్‌గా ప్రధాని మోడీ తెచ్చిపెట్టుకున్నారు. ఇప్పుడు ఆయన కూడా చేతులెత్తేయడం గమనార్హం. సంక్షోభాన్ని గట్టెక్కిస్తారని ఆశించిన బీజేపీ నేతలకు ఆర్‌బీఐ గవర్నర్ వ్యాఖ్యలు రుచించకపోయి ఉండొచ్చు. ఎంతోకొంత పడిపోతుందని అంచనా వేశాం తప్ప ఇంత తక్కువగా ఉంటుందని అనుకోలేదని వృాఎద్ధిరేటును చూసి ఆయన ఆశ్చర్యపోవడంలో వింతేమీ లేదు. కేంద్రంలోని కార్పొరేట్ వింగ్‌లో ఆర్థిక సెక్రటరీగా గుర్తింపు తెచ్చుకున్న శక్తికాంతదాస్‌కు ఆర్థిక పరిస్థితి గురించి ముందుగానే అంచనా లేదనుకోవడం అమాయకత్వమే అవుతుంది. ఆయన మోడీకి నమ్మినబంటు. ప్రస్తుత పరిస్థితుల్లో మందగమనాన్ని అంచనా వేసి చెప్పడం కష్టమేనని చెప్పిన గవర్నర్.. రెండో త్రైమాసికంలో వృాఎద్ధి మరింత కుంగిపోయే అవకాశం ఉందని చెప్పకనే చెప్పారు. అయితే, ఉద్దీపన చర్యలతో దేశ ఆర్థిక వ్యవస్థ తిరిగి వేగంగా వుంజుకుంటుందన్న ఆశ ఆయనకు ఏ కోశానా లేదు. పొమ్మనలేక పొగపెట్టినట్టుగా రఘురామ్‌రాజన్‌ను, ఉర్జిత్‌పటేల్‌ను తప్పుకునేలా చేసిన మోడీ సర్కార్ శక్తికాంతదాస్‌ను అలా సాగనంపుతారని అనుకోలేం.

కార్పొరేట్ అనుకూల నిర్ణయాలే ప్రస్తుత ఈ పరిస్థితికి కారణం. నోట్లరద్దు, జీఎస్టీలు ఆర్థికరంగాన్ని మరింత ఆందోళనలోకి నెట్టేసాయి. ఈ విధానాలు చిన్న వ్యాపారులు, అసంఘటిత రంగాలను కుప్పకూల్చాయి.. కనీస వేతన చట్టం అమలుగాక పోవడం, ఉపాధి తగ్గడం, ఉద్యోగాలు పోవడం జరుగుతున్నాయి. కార్పొరేట్లకు, పారిశ్రామికవేత్తలకు లక్షల కోట్ల రుణాలివ్వడం వల్ల బ్యాంకులు దివాళా తీశాయి. ఎల్ఐసీ, బీఎస్ఎన్ఎల్, ఎయిర్ ఇండియాలను అమ్మకానికి పెట్టింది. అందులో భాగంగానే భారత్ పెట్రోలియం సంస్థను అమ్మేయడానికి రేటు కూడా ఖరారు చేసింది. ఆఖరుకు రక్షణ సంస్థలనూ ప్రయివేటీకరించేందుకు సిద్ధమైంది. బొగ్గులోనూ విదేశీ పెట్టుబడులకు ఆహ్వానం పలికింది. ప్రస్తుత సంక్షోభానికీ, ప్రజల మధ్య అసమానతలు పెరగడానికీ ప్రధాన కారణం ప్రభుత్వరంగాన్ని విస్మరించి ప్రయివేటు పెట్టుబడులకు అనుమతించడమేనన్నది అనుభవం చెవుతున్న సత్యం.

వృాఎద్ధి రేటు ఐదుశాతంగా పడిపోయిందని కేంద్రప్రభుత్వం గతనెలలోనే ప్రకటించింది. అయితే, మందగమన పరిస్థితులు పోయి ఆర్థిక వ్యవస్థ ఎప్పుడు కోలుకుంటుందన్న దానికి శక్తికాంతదాస్ వద్ద స్పష్టమైన సమాధానం లేదు. సర్కారు సరైన చర్యలు తీసుకుంటే పరిస్థితులు చక్కబడొచ్చంటున్న ఆర్‌బీఐ గవర్నర్ ఇప్పుడు తీసుకుంటున్న నిర్ణయాలు మంచివేనని చెప్పేందుకు వెనుకాడుతున్నారు. రిజర్వు బ్యాంకు నుంచి అందుకున్న లక్షన్నరకోట్లకు పైగా సొమ్ములో బ్యాంకులకు రూ.70వేలకోట్లను కేంద్రం కేటాయించింది. నిరర్థక ఆస్తుల ఊబిలోకి జారిపోయిన బ్యాంకులను బయటకు లాగే పేరిట విడతలవారీగా వేలకోట్లు కుమ్మరిస్తున్నది. బ్యాంకుల వద్ద డబ్బు లేకపోవడానికి కారణం పారిశ్రామికవేత్తల్లో కొందరు తీసుకున్న డబ్బును చెల్లించకుండా ఎగ్గొట్టడమే. బ్యాంకులను మోసగించిన వారిపై ఎలాంటి చర్యలూ లేవు. వారి నుంచి వసూళ్లు చేస్తున్నదీ లేదు. మందగమనానికి ప్రజల్లో కొనుగోలుశక్తి లేకపోవడమే ప్రధాన కారణం. విదేశీపెట్టుబడుల కోసం ద్వారాలు తెరవడం, పారిశ్రామికవేత్తలకు ఉద్దీపనలు, రాయితీలు, వడ్డీరేట్లు తగ్గించడం వంటి నిర్ణయాలు తీసుకున్నా ఇవేమీ దిగజారుతున్న ఆర్థిక వ్యవస్థను ఆదుకోలేవన్నది ఆర్థికనివుణుల విశ్లేషణ.

యాజమాన్యాలను ఆదుకునేందుకు కేంద్రం పెద్దలు హడావుడి పడ్డారే గాని, ఉద్యోగాలు కోల్పోయిన వారికి, నిరుద్యోగులకు సహాయంగా చిటికెన వేలు కదల్చలేదు. ఈ ఉద్దీపన కుబేరులకు తప్ప సామాన్యులకు ఒరగబెట్టిందేమీ లేదు. కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా మోడీ ప్రభుత్వం వ్యవహరించిన విధానాల వల్లనే అసమానతలు పెరిగాయన్నది వాస్తవం. ఈ సంక్షోభం నుంచి గట్టెక్కేందుకు, ప్రభుత్వ పెట్టుబడులను ప్రోత్సహించడమే పరిష్కారమార్గమని అమర్త్యసేన్, ప్రభాత్‌పట్నాయక్ లాంటి ఆర్థిక వేత్తలతో పాటు వామపక్షాలూ చెబుతున్నాయి. పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్న మోడీ ప్రభుత్వం మేధావుల విజ్ఞప్తులను చెవికెక్కించుకుంటున్నదెక్కడీ.

# మహా మంచిమాట

కోదాడ, మేజర్‌న్యూస్ : కులం అడ్డుగోడలు – మతం నిలువు గోడలు మనిషి జీవితాన్ని ఛిద్రం చేస్తున్న సమాజం మనది. తమ కులానికి చెందని వారిని, తమ మతం కానివారిని ప్రేమించినందుకు, పెండ్లాడినందుకు సొంత బిడ్డల్ని సైతం నిర్ధాక్షిణ్యంగా నరికి చంపుతున్న దుస్థితి. ఈ నేపథ్యంలో బుధవారంనాడు సర్వోన్నత న్యాయస్థానం కుల, మతాంతర వివాహాలపై వెలువరించిన అభిప్రాయం అక్షరాలా అనుసరణీయం. ”కులాంతర, మతాంతర వివాహాలకు వ్యతిరేకం కాదు. అలాంటి వివాహాలవల్ల ’సమాజవాదం’ బలపడుతుంది. హిందూ–ముస్లిమ్ వివాహాలు కూడా ఆమోదయోగ్యమే. చట్టప్రకారం ఒకరినొకరు పెండ్లాడితే సమస్య ఏముంటుంది. కులాల అంతరాలు కూడా తొలగిపోతే మంచిదే. ఉన్నత కులాలు, నిమ్న కులాలుగా చెప్పుకుంటున్నవాళ్లు పెండ్లిండ్లు చేసుకుంటే మరింత మేలు” అని జస్టిస్ అరుణ్ మిశ్రా, జస్టిస్ ఎం.ఆర్.షాలతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన హిందూ యువతిని ముస్లిం యువకుడు హిందూ మతంలోకి మారి పెండ్లి చేసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ ఆమె తండ్రి హైకోర్టును ఆశ్రయించగా, హైకోర్టు ఆ ఇద్దరూ కలిసి జీవించవచ్చునని తీర్పునిచ్చింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ అమ్మాయి తండ్రి సుప్రీం కోర్టును ఆశ్రయించగా ఈ కేసును విచారించేందుకు ధర్మాసనం అంగీకరించలేదు. ఈ కేసు విచారణ జరపబోమని స్పష్టం చేస్తూ ”ఆమె ప్రయోజనాలు కాపాడాలని తాము కోరుకుంటున్నామని, ఆ యువతిని బాగా చూసుకోవాలని, నమ్మకమైన భర్తగానేకాక గొప్ప ప్రేమికునిగా మసలుకోవాలని” కోర్టు అతనికి సూచించింది.


## కాంగ్రెస్ నేతల సంబరాలు





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : శుక్రవారం ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి, మంత్రిమండలి అంత కలిసి, ఆలేరు ఎమ్మెల్యేగా గెలిచిన బడుగు బలహీనవర్గాల నేత భీర్ల అయిలయ్యకి ప్రభుత్వ విప్‌గా నియమింప చేసినందున టపాకాయలు కాల్చి మిఠాయి పంచిన యాదాద్రి మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్స్, పట్టణ అధ్యక్షులు, పట్టణ నాయకులు, ప్రభుత్వ విప్‌గా నియమితులైన బీర్ల ఆయిలన్నకు శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి పట్టణ అధ్యక్షులు బందరాపు బిక్షపతి గౌడ్, 8వార్డు కౌన్సిలర్ ముక్కర్ల మల్లేష్ యాదవ్, 1వార్డు కౌన్సిలర్ గౌలికర్ అరునరాజేష్, బిట్టు హరీష్,సుడుగు జీవన్ రెడ్డి, గుండ్లపల్లి నరసింహ, భరిగే రంచెందర్, పెలిమెల్లి వెంకటేష్,నువ్వుల రమేష్,అరే రాంచెందర్, పూసల భారత్, ప్రవీణ్, సయ్యద్ సలీం, సుధగని గోపాల్, సుదగాని శ్రీహరి, పల్లేపాటి మహేష్, బొజ్జ సంబేష్ గుండు నరసింహ, తదితర కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఆండాలమ్మ ఊంజల్ సేవా ఉత్సవం



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రంలో యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం శుక్రవారం ఆలయంలో నిత్య పూజలతో పాటు సంప్రదాయ పర్వాలు నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభులకు ఆస్థాన పరంగా పూజించిన తదుపరి సాయంత్రం వేళ ఆండాళ్ అమ్మవారి ప్రత్యేక అలంకరణలతో తీర్చిదిద్ది ఉంజల్ సేవా ఉత్సవాన్ని చేపట్టారు. ముత్యాల పల్లకి పై అలంకృత అయిన అమ్మవారిని ఆరాధిస్తూ పూజారులు హారతి నివేదించారు. ఆస్థాన విద్వాంసులు సన్నాయి రాగాలు డోలు వాయిద్యాలు మేళతాళాల తో సంకీర్తనలు పలికించి అమ్మవారికి నివేదన సమర్పించారు. ప్రధాన ఆలయంలో శుక్రవారం పురస్కరించుకొని ఆండాళ్ అమ్మవారి ఉంజల్ సేవ మహొూత్సవం ఆలయ అర్చకులు నిర్వహించారు. శుక్రవారం వివిధ కైంకర్యాల్లో వచ్చిన ఆదాయం 23,66,593.

## భట్టిని కలసిన కుడుదుల నగేష్

భువనగిరి(ఆలేరు) మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కను వారి చాంబర్‌లోనే ఆలేరు మాజీ ఎమ్మెల్యే,ప్రస్తుత జడ్పీ ఫ్లోర్ లాడర్ డాక్టర్ కుడుదుల నగేష్ కలసి శుభాకాంక్షలు తెల్పారు.



## వ్యవసాయ కూలీలకు మెరుగైన వైద్యం అందించాలి

### ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : వ్యవసాయ కూలీలకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. భువనగిరి మండలంలోని బొల్లెపల్లి శివార్లలో ఆటో బోల్తా పడిన ప్రమాదంలో 15 కూలీలకు గాయాలయ్యాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన బాపట్ల చెందిన వలస కూలీలు వరి నాట్లు వేయడానికి మూడు రోజుల క్రితం బొల్లెపల్లి గ్రామానికి వచ్చారు. బొల్లెపల్లి చుట్టుపక్కల వ్యవసాయ పనులకు వెళ్లి వస్తుండగా కూలీల ఆటో బోల్తా పడింది ఈ సంఘటన గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్‌కి ఫోన్ ద్వారా ఆదేశాలు ఇచ్చారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కూలీలా పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.

## అండర్ -14,17 క్రీడలలో అర్హత సాధించిన విద్యార్థులు

### క్రీడలలో అర్హత సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపిన ప్రభుత్వ ఉపాధ్యాయులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : ఉమ్మడి నల్గొండ జిల్లాలో గురువారం 67వ నేషనల్ స్కూల్ గేమ్స్ లను కోదాడ ప్రభుత్వ బాలుర పాఠశాలలో అండర్ 14,17 క్రీడలు నిర్వహించినారు. ఈ క్రీడలకు మండలంలోని పలవెల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన బాలబాలికలకు పాల్గొన్నారు. బేస్బాల్ క్రీడలో సెలక్షన్స్ నిర్వహించగా పలివెల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు అండర్ 14 17 విభాగంలో జిల్లా టీమ్‌కు అర్హత సాధించినారు. అండర్ 17 విభాగం నుండి బాలురలు వి.మోక్షజ్ఞ, ఏ.వినయ్,ఎం.రోహిత్, బాలికలు డి.మేఘన, జె.నక్షత్రలు ఉన్నారు. అండర్ 14 విభాగం నుండి బాలుర విభాగంలో జి. దినేష్ కార్తిక్, ఎం.సాయి చరణ్ తేజ, జి. సిద్దు,పి. సాయి చరణ్ బాలికల విభాగంలో బి.కీర్తన, బి.వైష్ణవి, వి.ఉషశ్రీలు ఉన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు పాఠశాల ఇంఛార్జి ప్రధానోపాధ్యాయులు ఎన్.హెప్సిభా, ఉపాధ్యాయుల బృందం, బొజ్జ అంజి అభినందనలు తెలిపారు.

## గాంధీపార్క్‌ని సందర్శించిన మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు



చౌటుప్పల్, మేజర్ న్యూస్ : చౌటుప్పల పట్టణ కేంద్రంలోని చిన్న కొండూరు రోడ్డులో ఉన్న గాంధీపార్క్‌ని శుక్రవారం మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు సందర్శించారు. గాంధీ పార్క్‌లో నిర్మిస్తున్న డ్రైనేజీ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. గాంధీపార్క్‌ని సుందరీకరణగా తీర్చిదిద్ది. ప్రజలు సేద తీర్చుకోవడానికి అనుగుణంగా రూపకల్పన చేయాలని సంబంధిత అధికారులకు కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్ కె.భాస్కర్ రెడ్డి, నాయకులు తాడూరి పరమేష్, బొబ్బిళ్ళ మురళి, దాచేపల్లి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

### దివిస్ పరిశ్రమ ఆధ్వర్యంలో

## పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ అందజేత



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, పాదరక్షలు అందించిన దీవిస్ కంపెనీ సహకారం అభినందనీయమని డి నాగరం సర్పంచ్ కళ్లెం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండల కేంద్రంలోని డి.నాగారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల ప్రజా పరిషత్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం దివిస్ లేభోరేటరీస్ లిమిటెడ్ కంపెనీ 92 వేల రూపాయల విలువ గల స్కూల్ బ్యాగ్స్, పాదరక్షలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ కళ్లెం శ్రీనివాసరెడ్డి హాజరై విద్యార్థులకు తన చేతుల మీదుగా స్కూల్ బ్యాగ్స్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివిస్ కంపెనీ వారు విద్యార్థులు చదువుతున్న పాఠశాలలకు అన్ని రకాల మౌలిక సదుపాయాలను, మెరిట్ విద్యార్థులకు స్కాలర్షిప్ ను అందిస్తూ వారి ఉన్నత విద్యకు తోడ్పాటు కంపెనీ వారు అందిస్తున్నారని కొనియాడారు. అలాగే పాఠశాల విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నతమైన స్థానానికి చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు దీవిస్ సిఎస్ఆర్ ఇన్చార్జి వల్లూరి వెంకటరాజు, సాయి కృష్ణ పాల్గొన్నారు.
5)

### అయ్యప్ప దేవాలయంలో

## అయ్యప్ప భక్తులకు అన్నదానం



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : శ్రీసత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయములో నిత్య అన్నదాన కార్యక్రమములో భాగంగా గురువారం నిమ్మల నరసింహ గౌడ్ - అండాలు దంపతులు, కొడుకు కోడలు సునీల్ గౌడ్ - శ్వేత దంపతులు, రాజేష్ గౌడ్ - పావని దంపతులు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మాలధారులకు అన్నదానము నిర్వహించడము మా పూర్వజన్మ సుకృతం అన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్, మాజీ అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళీ గురుస్వామి, తూర్పాటి శంకర్ గురుస్వామి, చింతల సాయిలు, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, తాడూరి పరమేష్, ఉప్పు ఆంజనేయులు, సుక్క సుదర్శన్, డాక్టర్ సుమన్ కళ్యాణ్, పెద్ద గొని రమేష్ గౌడ్, అంతటి రాము, గుత్తికొండ సుధీర్, తొర్పునూరి నాగరాజు, పల్సాం రాజేష్, మాదాని సంపత్, జిట్ట కృష్ణ, బొడ్డు రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేలను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ జడ్పీటీసీ

నాగారం, మేజర్‌న్యూస్ః తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులుగా ఎన్నికైన శుభసందర్భంగా గౌరవ శాసన సభ సభ్యులు శ్రీ మందుల సామేలును హైదరాబాద్ తన నివాసంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు తిరుమలగిరి మాజీ జడ్పీటీసీ పేరాల పూలమ్మ- సోమయ్య మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఘంటా శ్యాంసుందర్ రెడ్డి, సోమిరెడ్డి, గట్టయ్య, కర్నాటి అంజయ్య, బోడ చంద్రయ్య, బొట్టు సురేష్ పాల్గొన్నారు.

# మోరి పనులను పరిశీలించిన కౌన్సిలర్ పంగరెక్క స్వామి



భువనగిరిటౌన్, మేజర్‌న్యూస్ ః భువనగిరి మున్సిపాలిటి అబివృద్ది పనులలో భాగంగా మున్సిపాల్ పరిదిలోని 8వ వార్డులో జరుగుతున్న మోరి పనులను వార్డు కౌన్సిలర్ పంగరెక్క స్వామి దగ్గరుండి పనులను పరిశీలించి మాటలాడుతు త్వరిత గతిన పనులను పూర్తి చేయాలని, పనులలో న్యాణ్యత ప్రమాణాలను పాటించాలని కోరారు. గతంలో ఈ ప్రాంతం జంఖన్న గూడెం, వసుంధర దియోటర్ వెనుక పెద్ద మోరి మురికి వాటర్ వర్షం పడినప్పుడెల్లా ఇండ్లలోకి మురికి నీరు వచ్చేదని,కాని ఈ పనులతో రాబోవు రోజులలో రావు అని తెల్పారు.

# ఎమ్మెల్యే కుంభంను కలసిన ఆలయ ఈవో, అర్చకులు



యాదాద్రిభువనగిరి, సూర్యప్రతినిధి ః భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని జుబ్లీహిల్స్‌లోని నివాసంలో వలిగొండ మండల పరిదిలోని ప్రముఖ దేవాలయం వేములకొండలోని శ్రీ మత్సగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాస్దానం మరియు ఆందోల్ మైసమ్మ గుడి ఆర్చకులు కలసి భగవంతుని ఆశ్శీసులను అందించారు. ఈ కార్యక్రమములో ఆలయ ఈవో తదితరులు పాల్గోన్నారు.

# ఆర్థిక సహాయం చేసిన బాల్య మిత్రులు



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని లింగాల గ్రామనికి చెందిన మామిడి కృష్ణయ్య ఇటీవల కరెంట్ షాక్‌తో మరణించగా ఆయన భార్య ఆదిలక్ష్మి కుమారుడు గణేష్ కూతురు నిహారికలకు కృష్ణయ్య బాల్య స్నేహితులు, పదవ తరగతి మిత్రులు అందరూ కలిసి రూ.50 వేల ఆర్థిక సహాయం చేసి వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని చెప్పారు. ఈ సందర్భంగా కృష్ణయ్య కుటుంబ సభ్యులు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లేపల్లి దుర్గారావు, వీరమల్ల సైదులు, పిన్నని ప్రవీన్, రణపంగ సైదులు, బొల్లం నాగరాజు, రణపంగ నరసయ్య, జూకూరి కిరణ్, మల్లేపల్లి చంద్రశేఖర్, చల్ల వెంకటేశ్వర్లు, రణపంగ మధు, మేకల సైదులు, బొల్లం నగేష్, ఉస్మాన్, తోటి మిత్రులు పాల్గొన్నారు.

# తెలుగు వారి కోసం ప్రాణ త్యాగం చేసిన త్యాగ శీలి పొట్టి శ్రీరాములు

మునగాల, మేజర్‌న్యూస్ : తెలుగు వారి కోసం ప్రాణ త్యాగం చేసిన త్యాగ శీలి పొట్టి శ్రీరాములు అని మునగాల ఆర్య వైశ్య సంఘం,వాసవి క్లబ్ నాయకులు అన్నారు. శుక్రవారం మునగాల మండల కేంద్రం లో రచ్చబండ వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూల మాలు వేసి నివాళులు అర్పించారు. పొట్టి శ్రీరాములు త్యాగాన్ని స్మరించారు. ఈకార్యక్రమం లో వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ వంగవేటి వెంకట గురుమూర్తి,వాసవి క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు కాపర్తి మణికంఠ,చక్కా కిషోర్,ఆర్య వైశ్య పెద్దలు నల్లపాటి శ్రీనివాస్,చిల్లంచర్ల శ్రీనివాస్,కందిబండ మంగేష్,గన్నవరపు వెంకన్న,బోనాల వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఇన్సూరెన్స్ చెక్

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్



హాలియా, మేజర్‌న్యూస్ : పెదవుర మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ.1,48,500 విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన నాగార్జునసాగర్ మాజీ శాసన సభ్యులు నోముల భగత్ కుమార్. పెద్దవూర మండలం, పులిచెర్ల గ్రామానికి చెందిన, బనావత్ సాగర్ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించడంతో బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉండడం వలన రూ.2,00,000 పార్టీ ఇన్సూరెన్స్ చెక్కును కుటుంబ సభ్యులకు అందజేసిన నోముల భగత్ కుమార్. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జాటావత్ రవి నాయక్, మార్కెట్ డైరెక్టర్ పొందిల్ల శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు చెన్ను వెంకట్ రెడ్డి, లాలు నాయక్, లక్ష్మణ్ నాయక్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఓట్లను ప్రత్యేక పోలింగ్ బూతులో చేర్చుటకు తహాశీల్దార్‌కు వినతి

## యువజన కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు జంగిలి నాగరాజు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలో నూతన గ్రామ పంచాయతీగా ఏర్పడిన గుండ్లోరిగూడెం గ్రామ పంచాయతీకి చెందిన 104 ఓట్లు మునుగోడు గ్రామ పంచాయతీ పరిధిలోని 157,159,163,164 బూతులలో ఉండడం వలన ఓటర్లు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అట్టి ఓట్లను వేరు చేసి గుండ్లోరి గూడెం గ్రామం 165 బూత్ లోకి మార్చాలని శుక్రవారం యువజన కాంగ్రెస్ నియోజక వర్గ నాయకులు జంగిలి నాగరాజు మునుగోడు మండల తహశీల్దార్ ఏం.నరేందర్‌కి వినతి అందజేసినారు. సానుకూలంగా స్పందించన తహసీల్దార్ అవకాశం ఉంటే వీలైనంత త్వరగా చెర్చుటకు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

# మంత్రి ఉత్తమ్ సహకారంతో రోడ్డు నిర్మాణం

## ఎంపిటిసి పరమేష్

గరిడేపల్లి, మేజర్‌న్యూస్ః గరిడేపల్లి మండలంలోని కొండయ్య గూడెం గ్రామంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీ నిధులతో, సీసీ రోడ్డు నిర్మాణం కోసం గానుగబండ ఎంపీటీసీ పాకాల పరమేష్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ పరమేష్ మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో ఈ నియోజకవర్గం అభివృద్ధి చెందిందని రాబోయే రోజుల్లో మన మంత్రి ద్వారా మన గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుందామని ఈ సందర్భంగా ఆయన గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వీరస్వామి, నీటి సంఘం మాజీ చైర్మన్ కందుల కోటిరెడ్డి, గరిడేపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బచ్చలకూరి కృష్ణ ప్రసాద్,నెంబర్ నాగిరెడ్డి, కొండయ్య గూడెం గ్రామం శాఖ అధ్యక్షులు దామోదర్ రెడ్డి, గానుగబండ గ్రామ శాఖ అధ్యక్షులు



నాగేందర్ బాబు, మాజీ ఎంపీటీసీ వెంకటరెడ్డి, ప్రతాప్ రెడ్డి, అంజిరెడ్డి, అదం, గోపిరెడ్డి, వీరారెడ్డి, శ్రీనివాసరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, మరియు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# భూదాన్ భూమికి సర్వే హద్దులు ఏర్పాటు

## కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని సర్వేనెంబర్ 174, 175లోని రెండెకరాల భూదాన్ భూమికి సంబంధించి సర్వే నిర్వహించి అధికారులు శుక్రవారం హద్దులను గుర్తించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్ బాబు, సుల్తాన్ రాజు పాల్గొని మాట్లాడుతూ నిరుపేదలకు చెందాల్సిన భూదాన్ భూమిని ఒక బడా రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆక్రమించి భూదాన్ భూమికి సంబంధంలేని ఇతర సర్వే నెంబర్లతో రిజిస్ట్రేషన్ చేసి పేద ప్రజలను మోసం చేసి విక్రయించడం జరిగిందని తెలిపారు. సదరు వ్యాపారి నిరుపేదలను మోసం చేసి కోట్ల రూపాయలు కొల్లగొట్టారని అన్నారు. చట్టవిరుద్ధంగా దురాక్రమాణానికి గురి అయిన భూదాన్ భూమిని కాపాడి కోట్ల విలువ చేసే ప్రజల ఆస్తి కాపాడాలని స్థానిక తహసిల్దార్‌కి ఫిర్యాదు చేయగా శుక్రవారం ఆర్ఐ సుధాకర్ రావు, సర్వేయర్ మురళి ఇట్టి భూమిని సర్వే నిర్వహించి హద్దులు నిర్ణయించడం జరిగిందని తెలిపారు. భూ అక్రమ దారులపై పీడియఫ్ ద్వారా కేసు నమోదు చేసి పేద ప్రజలకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు లింగయ్య, శాంత, దానంత, బుచ్చి రాములు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల పట్టణ కేంద్రంలోని పురపాలక సంఘం కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మున్సిపల్ చైర్‌పర్సన్ వెన్ రెడ్డి రాజు పాల్గొని తన చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఎమ్మార్వో ఎస్ హరికృష్ణ, ఆర్ఐ సుధాకర్ రావు, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్స్ ఎండి బాబా షరీఫ్, కొరగొని లింగస్వామి, బత్తుల రాజ్యలక్ష్మి, బండమీది మల్లేష్, ఆలే నాగరాజు, కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, సుల్తాన్ రాజు, గోపగొని లక్ష్మణ్, ఉబ్బు వెంకటయ్య, అంతటి బాలరాజు, దండ అరుణ్ కుమార్, బొడిగ బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కూనంనేని సన్మానించిన అభ్యుదయ రచయితల సంఘం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్రంలో అభ్యుదయ భావాలూ, ప్రజా సాహిత్య వ్యాప్తికి కవులు, రచయితలు కృాఎషి చేసి సమాజ ప్రగతికి దోహద పడాలని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు కోరారు. సామజిక వ్యవస్థను జాగృాఎతం చేసిన చరిత్ర 'అరసం' కు ఉందని తెలిపారు. హైదరాబాద్, హిమాయత్ నగర్, మఖ్దూమ్ భవన్ లో శుక్రవారం తెలంగాణ అభ్యుదయ రచయితల సంఘం ఇటీవలే ఎమ్మెల్యే గా ఎన్నికైన కూనంనేని సాంబశివ రావు సన్మాన సభ నిర్వహించింది. ఈ సభకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు డా. పల్లేరు వీరాస్వామి అధ్యక్షత వహించగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపోలు సుదర్శన్ స్వాగతం పలికారు. రాష్ట్రంలోని నలుమూలలనుండి కవులు, రచయితలు ఈ సభకు హాజరైయ్యారు. ఈ సందర్భంగా డా. పల్లేరు వీరాస్వామి, రాపోలు సుదర్శన్, సంఘం ఉపాధ్యక్షులు బొమ్మగాని నాగభూషణం, నిధి, కార్యనిర్వాహక కార్యదర్శి కెవిఎల్, కార్యదర్శులు డి. కమల రెడ్డి, మద్దిలేటి, కార్యనిర్వాహక సభ్యులు జి. చంద్రమోహన్ గౌడ్, వై. పాండురంగ రెడ్డి, అటుకుల రాజు, బి. మహేందర్ గౌడ్ తదితరులు కూనంనేని సాంబశివ రావు కు శాలువా, గజమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం కూనంనేని సాంబశివ రావు మాట్లాడుతూ బీజేపీ తన మతతత్వ విష రాజకీయాలతో భారతదేశాన్ని చీకటి యుగంలోకి నెట్టిందని, దేశంలో స్వేచ్ఛ కరువై అశాంతి, అసహనం పెరిగిపోయిందని ఆందోళన వ్యక్తం చేసారు. మతతత్వ, విభజన రాజకీయాలు దేశానికి ప్రమాదకరం అని, మణిపూర్ హింసతోపాటు వివిధ రాష్ట్రాల్లో మత హింసపై మౌనంవహించొద్దని, ప్రగతిశీల రచయితలు రచనల ద్వారా ఐక్యత, శాంతి వైపు ప్రజలను ప్రేరేపించడానికి కృాఎషి చేయాలనీ అయన కోరారు. సమాజంలో సామాజిక న్యాయం కోసం తీసుకురావాల్సిన మార్పులు ప్రగతిశీల రచయితలు తమ రచనల ద్వారా తెలియజేయాలన్నారు.

# బాల కార్మికులు లేని మండలం చూడాలి



హైదరాబాద్ మేజర్ న్యూస్ : శుక్రవారం సింగరేణి కాలనీలో బాలల హక్కుల పరిరక్షణ వేదిక సైదాబాద్ మండల కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.షేక్.మహమూద్ అద్యక్షతన జరిగిన కార్యక్రమానికీ బాలల హక్కుల పరిరక్షణ హైదరాబాద్ కన్వీనర్ కృాఎష్ణ గౌడ్,కార్యదర్శి లక్ష్మీ నారాయణ పాల్గొని వారు మాట్లాడుతూ కార్యక్రమంలో సైదాబాద్ మండలంలో షిఫ్టింగ్ పాఠశాలల వలన బాలకార్మికులు తయారైతున్నారు కావున ఈ మండలంలో షిఫ్టింగ్ పాఠశాలలను మూసివేయాలనీ అదేవిధంగా ఎటువంటి షరతులు లేకుండా విద్యార్థలను పాఠశాలలో అడ్మిషన్లు ఇవ్వాలనీ,తరగతీవారి విద్యాసామర్థ్యాలు వచ్చే విధంగా వద్యారంగం పనిచేయాలనీ,బాలకార్మికులు లేని మండలం ఏర్పాటుకు అందరు సహకరించాలనీ పై సమస్యలు పరిష్కారంకోసం సంబందిత అధికారులకు వినతిపత్రాలు,అవసరమైతేధర్నాలు చేసైనా పిల్లల హక్కులు కాపాడుతామని తెలియజేయడం జరిగింది.నూతన కమిటీగా సైదాబాద్ మండల కన్వీనర్ గా షేక్.మహమూద్ ను మరల ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.కో కన్వీనర్లుగా కట్ట.సుదర్శన్,నస్రీన్ ,అడ్వైజర్లుగా మాణిక్ రావు,రవి గార్లు ఎన్నికైయారు.ఎక్స్ క్యూటివ్ సభ్యులు గోపాల్,దశరత్ నాయక్,రమేష్,భర్మ నాయక్ ,విజయ్,మిగితా వారు సభ్యులుగా యమ్.వి.ఫౌండేషన్ సబ్యులు అలివేలు,సాయిలక్ష్మి ,సంతోషి పాల్గొన్నారు.

# చంపాపేట్ వికలాంగుల సదన్‌లో జన్మదిన వేడుకలు

- టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్
- వికలాంగుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తా
- ఓడినా -గెలిచినా ప్రజాసేవలో ముందుంటా
- మధు యాష్ కి గౌడ్ ఫౌండేషన్ ద్వారా ఉచితంగా విద్య -వైద్యం





కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కి గౌడ్ జన్మదిన సందర్భంగా చంపాపేట్ డివిజన్ రెడ్డి కాలనీలోని హాస్టల్ లోని దివ్యాంగుల మధ్య జన్మదిన వేడుకలు జరువుకున్నారు. దివ్యాంగులు హృాఎదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. గడిచిన 10 సంవత్సరాల లో గత ప్రభుత్వం నుండి ఒక్కనోటిఫికేషన్ లేక, హాస్టల్లో కనీస వసతులు లేక మనోవేదనకు గురయ్యామని వికలాంగులు ఆయన దృాఎష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల స్థితిగతులు దగ్గరుండి చూశానని, అందుకే మధు యాష్కీ గౌడ్ ఫౌండేషన్ ద్వారా ఉచిత విద్య వైద్యం వంటి పలు సేవా కార్యక్రమాలు తన సొంత నిధులతో చేపడుతున్నానని తెలిపారు. అదే ప్రక్రియలో ఎన్నికల ముందు వీరికి మాట ఇచ్చిన ప్రకారం వికలాంగుల బాలుర బాలికలు హాస్టల్ విద్యార్థులకు మదు యాష్కి గౌడ్ పౌండేషన్ తరవున ,ఆర్ ఓ వాటర్ ప్లాంట్ మరియు ప్యాన్లు సిసి కెమారాలు వాషింగ్ మిషిన్ ఇంటర్నెట్ సదుపాయం ఇతర సామాగ్రి కల్పించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వంలో జాబ్ క్యాలెండర్ ద్వారా అర్హత ఉన్నవారికి ఉద్యోగాలు కల్పిస్తానని విద్యార్థులకు బరోసాను కల్పించడం మూలంగా అందరు హర్షం వ్యక్తం చేశారు. నిరంకుశ పాలన అంతమైందని , నూతనంగా ఏర్పడ్డ ప్రజాపాలనలో అన్ని రంగాల వారికి సముచిత న్యాయంతో పాటు జీవిత భద్రత కల్పించడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతుందన్నారు. నమ్మిన తెలంగాణ ప్రజలను వంచనకు గురిచేసి అక్రమ ఆస్తులను కూడా పెట్టుకున్న ఎవరిని కాంగ్రెస్ ప్రభుత్వం వదలదని హెచ్చరించారు. వారి భరతం పట్టడానికి ప్రత్యేక ప్రణాళికతో ప్రభుత్వం సిద్ధమవుతుందని అన్నారు. గత ప్రభుత్వం వారి కి అక్కర వచ్చే విధంగా ప్రజలను కొట్టడానికి పోలీస్ వ్యవస్థ తో పాటు మద్యం తాగించటానికి ఎక్సైజ్ శాఖలో మాత్రమే రికట్మెంట్ చేసిందని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ ,డివిజన్ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తోకటి కిరణ్, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, గోపాల్ ముదిరాజ్ ,డిసిసి అధికార ప్రతినిధి బద్రీనాథ్ గుప్తా, దుర్గయ్య గౌడ్ ,జహంగీర్ , మొగలివువ్వ నారాయణ, జిట్టా సురేందర్ రెడ్డి, రఘునందన్ రెడ్డి,గడ్డం వెంకటేష్,చింటూ,రవీందర్ గౌడ్,రాము యాదవ్,జక్కా సందీప్,వీరేష్ గౌడ్,రఘు, సురేందర్, అబ్దుల్లా, బాలరాజ్, సుజాత,అనిత, యాదమ్మ,సరిత,అలివేలు,భాగ్య,బేబీ తదితరులు పాల్గొన్నారు

# నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వానికి శుభాకాంక్షలు

**మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ వెల్లడి.**




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :ఏఐటియుసి రాష్ట్ర కార్యాలయం సత్యనారాయణరెడ్డి భవన్ లో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి సమావేశం పూసాల రమేష్ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సంఘం జాతీయ అధ్యక్షురాలు బి.వి.విజయలక్ష్మి మరియు ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజులు మాట్లాడుతూ... సిపిఐ పార్టీ నుండి శాసన సభ్యులు గా కొత్తగూడెం నుండి ఎన్నికైన గౌరవ కూనంనేని సాంబశివరావుకు అభినందనలు తెలిపారు. అలాగే నూతనముగా ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు, అభినందనలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన రూ 10, 000/-లు వెంటనే కార్మికులకు అంద చేయాలని కో రారు. అలాగే వంట కార్మికుల మిగితా సమస్యలు కూడా వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షురాలు శ్రీమతి డి కమలారెడ్డి,సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్,సత్తనపెల్లి విజయలక్ష్మీ, రామకష్ణ , రాజేశ్వరి,రాములు, రామ్మూర్తి, రంగారెడ్డి, ప్రసాద్, వెంకటేష్, సాయిలు, ముంతాజ్,రాధ,మంగ,పున్యవతి, విజయలక్ష్మి,రమ,ప్రమీల, సయ్యద్,వసంత, రాజవ్వ, లక్ష్మి,వసంత,రేఖ, తదితరులు పాల్గొన్నారు.



శ్రీశైలం దేవస్థానం లోని వెలమ అసోసియేషన్ ట్రస్ట్ సభ్యుడు గొట్టుముక్కల నాగేశ్వరరావు, పావని దంపతుల పెళ్లిరోజు సందర్భంగా శుక్రవారం కూకట్ పల్లి పాత శివాలయం లో అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తీగల పాండురంగారావు, ప్రభాకర్ గౌడ్, ఆలయ నిర్వాహకులు నరసింహులు గౌడ్, శేఖర్ బిక్షపతి పాల్గొన్నారు.

## మధుయాష్కీ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్బీనగర్ ప్రచార కమిటీ చైర్మన్ ప్రకాష్ గౌడ్ ,గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, వేదిరే యోగేశ్వర్ రెడ్డి, దుర్గయ్య గౌడ్ లు ఆయన నివాసంలో కలసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారికి కృాఎతజ్ఞతలు తెలుపుతూ రాజకీయంలో గెలువు ఓటములు సహజమని ఓడినా నమ్ముకున్న ప్రజల సమస్యలు పరిష్కరించడంలోనే నిజమైన గెలువుందనీ , ప్రజా క్షేత్రంలో చురుకుగా పనిచేస్తూ గత ప్రభుత్వంలో నష్టపోయిన వారికి న్యాయం చేద్దామని ఆయన సూచించారు.

# ఘనంగా మధుయాస్కి జన్మదిన వేడుకలు



ఎల్బినగర్ మేజర్ న్యూస్:కాంగ్రెస్ పార్టీ ఏ ఐ సి సీ కమిటీ సభ్యులు మధు యాష్కీ గౌడ్ గారి 63వ జన్మదిన సందర్భంగా ఎల్ బి నగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తల మధ్యన ఘనంగా జన్మదిన వేడుకలు జరువుకున్నారు పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి వచ్చి మధు యాస్కికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు వారికి కలిసిన వారిలో ప్రవీణ్ రెడ్డి ,కరణ్ కుమార్,సయ్యద్ అమీర్, గౌసుద్దీన్,శివ తదితరులు పాల్గొన్నారు.

# ఒకే భాష ఎవరి కోసం..?

*"జన గణ మన అధినాయక జయహే!*
*భారత భాగ్యవిధాతా!*
*పంజాబు సింధు, గుజరాత, మరాఠా*
*ద్రావిడ, ఉత్కళ, వంగ!*
*వింధ్య, హిమాచల, యమునా గంగ*
*ఉచ్ఛల జలధితరంగ!"...*

అంటూ వైవిధ్య భరితమైన భారతదేశ భౌగోళిక, భాషా, సాంస్కృతిక ముఖచిత్రాన్ని హృద్యంగా ఆవిష్కరిస్తాడు విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్.. ఇది కోట్లాది మంది భారతీయులు గొంతుల్లో ప్రతిధ్వనించే మన జాతీయగీతం. మన జాతీయ భావనకు, నిజమైన భారతీయతకు ఓ ప్రతీక. రవీంద్రుడు చెప్పినట్టు భిన్న మతాలకు, భిన్నజాతులకు, భిన్న భాషలకు, విభిన్న సంస్కృతులకు నిలయం ఈ నేల. భిన్నత్వంలో ఏకత్వం.. ఏకత్వంలో భిన్నత్వమే భారతీయతగా నిర్మించబడ్డ దేశం. కాబట్టే సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణమని "ప్రతిజ్ఞ" చేస్తున్నాం. కానీ నేడు ఆ భారతీయతకే ప్రమాదం ముంచుకొస్తుందా..? పాలకపార్టీ నేతల ప్రకటనలు, వారి పాలనా తీరూ చూస్తుంటే అవుననే సంకేతాలే కనిపిస్తున్నాయి. "ఒకే దేశం.. ఒకే భాష" అంటూ బీజేపీ అధ్యక్షుడు, హౌం మంత్రి అమిత్‌షా తాజా ప్రకటన దీనిని మరింత రుజువు చేయటమే కాదు, దేశంలో ప్రకంపనలు సృష్టిస్తున్నది.

"హిందీ దివస్" సందర్భంగా.. హిందీ జాతీయ భాషగా అమలు పరచాలనీ, అందరూ హిందీ మాట్లాడాలనీ, దేశాన్ని ఏకం చేయగలిగే భాష హిందీ ఒక్కటేననీ సెలవిచ్చారు అమిత్‌షా. ఇది రాజ్యాంగ విరుద్ధమే గాక, భారతదేశ ఔన్నత్యానికే పెను సవాలు. ఎందుకంటే.. ఈ దేశం భిన్న జాతుల, మతాల, భాషల, సంస్కృతుల సమాహారం. అందుకే స్వాతంత్ర్యానంతరం ఈ దేశాన్ని "భారత యూనియన్"గా ప్రకటించుకున్నాం. కానీ, ఇప్పుడా సమాఖ్య స్ఫూర్తికే విఘాతం కలిగించే విధంగా బీజేపీ వ్యవహరిస్తున్నది. ఇప్పటికే అమలులోకి తెచ్చిన ఆర్టికల్ 370 రద్దు వంటి అప్రజాస్వామిక నిర్ణయాలు మొదలుకుని ఇప్పుడు "ఒకే దేశం ఒకే భాష" అనే అప్రజాస్వామిక ప్రతిపాదన వరకూ అన్నింటా ఇదే వ్యక్తమవుతుండటం గమనార్హం! ఈ దేశంలో 130 కోట్లమంది ప్రజలున్నారు. మెజారిటీ ప్రజలకు హిందీ మాతృభాష కాదు. దేశం మొత్తం మీద చూసినా హిందీ మాట్లాడేవారు 45శాతానికి లోపే. కాబట్టే మన రాజ్యాంగం 8వ షెడ్యూల్‌లో 22 భాషల్ని అధికార భాషలుగా గుర్తించింది. ఈ విధంగా అన్ని భాషలకూ సమాన ప్రాధాన్యతనిస్తూ మన భాషా సాంస్కృతిక వైవిధ్యాన్ని కాపాడటానికి, భావోద్వేగపరమైన అనేక సమస్యల పరిష్కారానికీ కృషి చేసారు మన రాజ్యాంగ నిర్మాతలు. ఈ నేపథ్యాన్ని విస్మరించి ఒక భాషను దేశం మొత్తం మీద రుద్దడమంటే అది ప్రజలపై దాడి చేయడమే. 21వ రాజ్యాంగ సవరణ 1967 ద్వారా రాష్ట్రాలకు కల్పించిన భాషాధికారాలకు చెల్లుచీటి రాయడమే. అంతే కాదు.. దేశంలో ప్రతి పౌరుడు తనకు నచ్చిన భాషను ఎంచుకునే హక్కును కల్పించే రాజ్యాంగంలోని 29వ అధికరణాన్ని కూడా ధిక్కరించడమే. ఇంతకు తెగించి కోట్లాది ప్రజల మాతృభాషలను కాలరాసాక ప్రజల అభివ్యక్తికి అసలు అవకాశముంటుందా..!? ఇది ప్రజలను తాము పుట్టిన మట్టికి తమనే పరాయివాళ్లను చేయడం కదా..!? అటువంట ప్పుడు భారతదేశం నా మాతృభూమి అని, బహువిధమైన నాదేశ వారసత్వ సంపద నాకు గర్వకారణమని ఎలా చెప్పుకోగలం..!?

అందుకే అమిత్‌షా ప్రకటన పట్ల ఆందోళనలు వెల్లువెత్తుతున్నాయి. హిందీయేతర రాష్ట్రాలన్నీ విమర్శలతో విరుచుకుపడుతున్నాయి. ప్రత్యేకించి దక్షిణాది భగ్గుమంది. ఆయా రాష్ట్రాల ప్రజలూ, భాషా సాంస్కృతిక సంస్థల నిరసనలు మిన్నంటాయి. ఆయా రాష్ట్రాల బీజేపీయేతర ముఖ్యమంత్రులందరూ స్పందించారు, ఖండించారు. కానీ తెలుగు నేలమీద ఆ స్థాయి స్పందనలు లేకపోవడం, తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులిద్దరూ నోరు మెదపకపోవడం విచారకరం.

రాజ్యాంగంలో పేర్కొన్నట్టు ప్రజలు ప్రధానంగా మాట్లాడే 22 అధికార భాషల్లో హిందీ కూడా ఒకటన్న విషయాన్ని మరుగునపెట్టి.. హిందీ ఒక్కటే జాతీయ భాష అన్న అబద్ధాన్ని నెత్తిన పెట్టుకుని ఊరేగజూస్తున్న పరివారానికి అడ్డుకట్ట వేయకపోతే జరుగబోయేది సాంస్కృతిక విధ్వంసమే. అది చరిత్రనే కాదు, భవిష్యత్తునూ మంటగలుపుతుంది. ఇది అమిత్‌షా బృందానికి తెలియనిదేమీ కాదు. తెలిసీ ఎందుకు చేస్తున్నారంటే.. వారికి కావల్సింది కూడా అదే కాబట్టి. మౌలికంగానే బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లది భారతీయ సాంస్కృతిక వైవిధ్యానికీ, చారిత్రక నేపథ్యానికీ, భిన్న జాతుల, మతాల సహజీవన సౌభ్రాతృత్వానికీ విరుద్ధమైన భావజాలం. భారత రాజ్యాంగానికీ, దాని లౌకిక స్ఫూర్తికీ వ్యతిరేకమైన రాజకీయ సిద్ధాంతం. కాబట్టి ఆ సిద్ధాంతాల ప్రాతిపదికనే అవి పాలన సాగిస్తున్నాయి. కానీ వాస్తవమేమిటంటే.. వారు ప్రతిపాదిస్తున్న హిందీ, హిందూ, హిందూత్వలకు భిన్నమైనదీ, ఉన్నతమైనదీ, విస్తృతమైనదీ ఈ దేశం. "భిన్నత్వంలో ఏకత్వమ"నే భారతదేశ విశిష్టతనూ, ప్రత్యేకతనూ మరిచి, హిందీ మాత్రమే ఈ దేశాన్ని ఏకం చేయగలదనడం ముమ్మాటికీ తప్పుడు అభిప్రాయం. అయినా అధికారం చేతిలో ఉంది కదా అని బలవంతంగా రుద్దితే అది భాషాపరమైన యుద్ధాలకు దారితీసి దేశ సమైక్యతకూ, సమగ్రతకూ ముప్పు తెస్తుందే తప్ప ఐక్యత ఎలా సాధిస్తుంది..!? ఇది ఒకే దేశం, ఒకే జాతి, ఒకే సంస్కృతి, ఒకే ఎన్నిక అనే ఆర్ఎస్ఎస్ భావజాలంలోంచి పుట్టుకొచ్చిన కుతంత్రం. ఈ కుతంత్రాలను గ్రహించి ఎండగట్టడం ద్వారా మాత్రమే ఈ దేశ ఐక్యత కాపాడుకోగలం.

## మూఢత్వానికి పరాకాష్ట

నల్గొండ, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీకి చెందిన భోపాల్ ఎంపీ సాధ్వీ ప్రజ్ఞాసింగ్ ఠాకూర్ మళ్లీ రెచ్చిపోయారు. అజ్ఞానాన్ని, అశాస్త్రీయతను, మూఢనమ్మకాలను, అబద్ధాలనూ ప్రచారం చేయడంలో పేరు గాంచిన ప్రజ్ఞాసింగ్ ఇప్పుడు చేతబడులపై పడ్డారు. ఇటీవల మరణించిన తమ పార్టీనేతలు అరుణ్‌జైట్లీ, సుష్మస్వరాజ్‌లు ప్రతిపక్షాలు చేసిన చేతబడుల కారణంగానే చనిపోయారని ఆమె శెలవిచ్చారు. సోమవారం భోపాల్‌లో జరిగిన జైట్లీ సంతాపసభలో ఆమె మాట్లాడుతూ "మీరు నమ్మండి.. నమ్మకపోండి.. నేను చెప్పింది నిజం.. జరిగిందదే.. ప్రతిపక్షాల చేతబడుల కారణంగానే జైట్లీ, సుష్మలు మరణించారు' అని స్పష్టం చేశారు. తాను పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో ఉండగానే ఓ సాధువు "చెడుకాలం రాబోతున్నందున జాగ్రత్తగా ఉండాలని" హెచ్చరించారనీ, అయితే తాను ఆవిషయం మరచిపోయాననీ జైట్లీ, సుష్మ మరణాల తరువాత స్వామీజీ చెప్పిన సంగతి తనకు గుర్తుకొచ్చిందనీ ప్రజ్ఞా చెప్పుకొచ్చారు. ఇలాంటి అసత్యాలను, మూఢనమ్మకాలను ప్రచారం చేయడం ప్రజ్ఞాకు కొత్తేమీ కాదు. తన ఎన్నికల ప్రచార సమయంలోనే ఆమె "మాలేగావ్ పేలుళ్ల కేసులో నన్ను అరెస్టు చేసిన ఏటీఎఫ్ చీఫ్ హేమంత్ కర్కరే నా శాపంతోనే మరణించారు" అన్నారు. ఆమె మాటలపై అప్పుడు దేశ వ్యాప్తంగా పెద్ద దుమారం రేగినా, ఆమె తీరు మాత్రం మారలేదు.. అయినా, ఇలా మూఢనమ్మకాలను ప్రచారం చేయడం, అందునా ఓ అత్యున్నత చట్టసభకు చెందిన ప్రజాప్రతినిధిగా ఈ ప్రచారం చేయడం రాజ్యాంగ వ్యతిరేకం, చట్టవిరుద్ధమని తెలిసినా బిజేపీ ఆమెపై ఎలాంటి చర్యా తీసుకోవడం లేదు. ప్రభుత్వం కూడా ఆమె నోటికి అడ్డుకట్ట వేయడం లేదు. పైపెచ్చు ప్రజ్ఞాసింగ్ సహచర ఎంపీ సాక్షి మహరాజ్ లాంటి వాళ్ళు ఆమెను బహిరంగంగా వెనకేసుకు వస్తున్నారు. ప్రోత్సహిస్తున్నారు. జేజేలు పలుకుతున్నారు.

ఈ మూఢత్వం కేవలం వ్యక్తులకు మాత్రమే పరిమితమైనది కాదు. వాస్తవానికి కమలనాథుల భావజాలమే అశాస్త్రీయతపై ఆధారపడినది. బీజేపీ ప్రచారం చేసే భావజాలంలో శాస్త్రీయత మచ్చుకైనా కనిపించదు. ఆ అశాస్త్రీయ భావజాలాన్ని మనస్ఫూర్తిగా నమ్ముతున్నారు కాబట్టే ప్రధాని మోడీ సైతం "మనకు ప్లాస్టిక్ సర్జరీ పురాణకాలంలోనే ఉంది. కాబట్టే గణేశుడికి ఏనుగు తలను అద్భుతంగా అతికించడం జరిగింది" అని పబ్లిక్‌గా ప్రవచించారు. ఒక ప్రజాస్వామ్య దేశపు ప్రధాని ఇంత అశాస్త్రీయతను ప్రచారం చేయడాన్ని చూసి ప్రపంచమే విస్తుపోయింది. అయినా బీజేపీ మోడీనే వెనకేసుకు వచ్చింది. ఆ బాటనే నడుస్తోంది. సాక్షాత్తూ దేశ ప్రధానే అలా మాట్లాడటం చూసి ప్రజ్ఞాసింగ్ లాంటి వారు మరింతగా రెచ్చిపోతున్నారు. పచ్చి అబద్ధాలను, మూఢనమ్మకాలను ప్రచారంలో పెడుతున్నారు.

మూఢత్వాన్ని నమ్మడం మూర్ఖత్వం. మూఢత్వాన్ని ప్రచారం చేయడం నేరం. నేరస్వభావులు మాత్రమే ఈ పని చేస్తారు. ప్రజలను మూఢత్వంలో ముంచి మత మనుగడ సాగించుకునేందుకు ఆరాటపడతారు. ఇప్పుడు కమలనాథులు అపనే చేస్తున్నారు. అబద్ధాలతో, అభూత కల్పనలతో, అశాస్త్రీయతతో ప్రజలను మభ్యపెట్టి, మాయచేసి, ఆశపెట్టి, భయపెట్టి తమ వెనకాల సమీకరించుకుంటున్నారు. అలా సమీకరించుకున్న జనాన్ని ఓట్లుగా మార్చుకుని రాజ్యమేలుతున్నారు. పాలకులు ఎవరైనా హేతుబద్ధ భావజాలాన్ని ప్రచారం చేయాలని రాజ్యంగం నిర్దేశిస్తున్నా, మూఢ నమ్మకాలను ప్రచార చేయడం నేరమని చట్టం స్పష్టం చేస్తున్నా మోడీ నుంచి ప్రజ్ఞాసింగ్ వరకు కమలనాథులంతా ఎందుకిలా ప్రవర్తిస్తున్నారు. ఎందుకంటే ప్రజల దృష్టిని, ఆలోచనలనూ ప్రక్కదారి పట్టించేందుకు. భారత ఆర్థిక వ్యవస్థను ప్రయివేట్, విదేశీ బహుళజాతి సంస్థల చేతుల్లో పెడుతున్న కారణంగా నేడు ప్రజలలో ఆకలి, అశాంతి పెరిగిపోతున్నాయి. ప్రజల ఆలోచనలను ఆవైపు నుంచి మళ్లించకుంటే వాళ్ళు తిరగబడడం ఖాయం. అప్పుడు మొదటికే మోసమొస్తుంది. ప్రజల ఆలోచనలను మొద్దుబార్చేందకు, దారితప్పించేందు మూఢత్వమే మేలైన మార్గం. అందుకే ఆ మార్గాన్ని ఎంచుకున్నారు.

అవును! ఇదంతా ఎవరో ప్రజ్ఞాసింగ్ లాంటి కొందరు వ్యక్తులు చేస్తున్న నేరం కాదు. ఇదొక వ్యవస్థీకృత నేరం. చాలా పద్ధతిగా, పకడ్బందీగా, జాగ్రత్తగా, సంస్థాగతంగా చేస్తున్న వ్యవస్థీకృతం నేరం. ఇందులో ప్రజ్ఞా సింగ్ లాంటి వాళ్ళు తెరముందటి పాత్రధారులు. ఇలాంటి సుశిక్షుతులైన పాత్రధారులు ఇప్పుడు మన దేశంలో తెరముందు, వెనుక లక్షల మంది ఉన్నారు. వీరి చేతుల్లోనే ప్రజలల్లో శాస్త్రీయ, హేతువాద భావజాలన్ని పెంచి, వారిముందు వెలుగు దారులు పరవాలని ప్రయత్నిస్తున్న కల్బుర్గీ, దబోల్కర్ లాంటి మానవతా మూర్తులు దారుణంగా చంపబడుతున్నారు.

శాస్త్రీయతకు, హేతువుకు తమ భావజాలం చుక్కెదురని, ప్రజలు మూఢత్వాన్ని వీడితే తాము మనుగడ సాగించడం అసాధ్యమనీ కమలనాథులకు, వారి సోదరులైన సంఘ్ పరివార్ శక్తులకూ మాబాగా తెలుసు. కాబట్టే, అనుక్షణం ప్రజలను మూఢత్వంలో ముంచేందుకు ప్రయత్నిస్తున్నారు. వీరిని ఎదుర్కోకుంటే, ప్రజలనుంచి వీరిని వేరు చేయకుంటే ఈ దేశం చీకటి యుగంలోకి తిరిగి పయనిచడం తథ్యం. ఈ నేపథ్యంలో ఈ ప్రజా వ్యతిరేక శక్తులను ప్రతి చోట, ప్రతిఘటించడం ప్రగతిశీల శాస్త్రీయ శక్తుల కర్తవ్యం.

## ద్వంద్వ నీతి

హాలియా, మేజర్‌న్యూస్ : కేంద్రంలో ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్‌షాల రాజకీయ విన్యాసాలు ఆందోళనకరం. ప్రజా పరిపాలనను గాలికొదిలేసి, కార్పొరేట్లకు మద్దతునివ్వడం, వారి అడుగులకు మడుగులొత్తుతూ రూపొందించిన చట్టాలను యిష్టారాజ్యంగా రద్దుచేస్తూ రాజకీయకక్రకు శ్రీకారం చుట్టారు. ప్రజల భావోద్వేగాలతో ఆటలాడుతూ ప్రమాదకర చర్యలకు పూనుకుం టున్న వైనానికి, ప్రస్తుతం దేశంలో చోటుచేసుకుంటున్న రాజకీయ పరిణామాలే ప్రత్యక్ష సాక్ష్యం. మతం పేర సామాన్య ప్రజల మధ్య విభేదాలు సృష్టించి, విభజించి పాలించే బ్రిటిష్ రూల్‌ను కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్నది. తెలుగు రాష్ట్రాల పాలకపార్టీలు ఈ ప్రమాదాన్ని గుర్తించకపోవడం చాలా బాధాకరం. ముఖ్యంగా టీఆర్ఎస్ విషయానికొస్తే, ఎన్నికల ముందు ఒకలా, తర్వాత మరోలా వ్యవహరిస్తున్నది. దేశానికి ప్రమాదకర శక్తులు బీజేపీ, కాంగ్రెస్‌లేనని చెప్పిన టీఆర్ఎస్ స్వరంలో మార్పు స్పష్టంగా వినిపిస్తున్నది. కేంద్రంలోని బీజేపీ సర్కార్ రాష్ట్రాల హక్కులు, అధికారాలను సైతం తనకు దఖలు పరుచుకునే ప్రయత్నంలో అనేక చట్టాలను ఏకపక్షంగా రద్దుచేసింది.

ప్రత్యేక ప్యాకేజీ కోరుతున్న తెలంగాణతోపాటు ప్రత్యేక హోదా ఆశిస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు పార్లమెంటులో కాశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి కల్పిస్తున్న 370 ఆర్టికల్‌ను ఎత్తేయడానికి మోడీ సర్కారుకు తోడ్పడ్డాయి. తద్వారా తాము కూర్చున్న కొమ్మను తాము నరుక్కోవడమే అయ్యింది. ఇలా అనేక ప్రజా వ్యతిరేక బిల్లులు, రాష్ట్రాల హక్కులను హరించే చర్యలకు బీజేపీ ప్రభుత్వానికి పార్లమెంటులో తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు రెండూ మద్దతునిచ్చాయి. ప్రధానంగా సమాచార హక్కు చట్టం కోరలు పీకేసీ, తాము ఆడిందే ఆటా పాడిందే పాటగా ప్రభుత్వాన్ని నడపాలని భావించారు మోడీ, షా ద్వయం. టీఆర్ఎస్, వైసీపీల మద్దతును కూడగట్టుకుని ప్రజావంచకంగా వ్యవహరించారు. ఆ బిల్లు సవరణతో ఆర్టీఐ కమిషనర్ల వ్యవహారాలకు సంబంధించిన అధికారాన్ని రాష్ట్రాలు కోల్పోయాయి. కమిషనర్ల జీతభత్యాలను నిర్ణయించడంతోపాటు, ఆ పోస్టుల పదవీకాలాన్ని ఎప్పుడంటే అప్పుడు కుదించే అధికారం, కమిషనర్లను యిష్టారాజ్యంగా తొలగించే, మార్చే అధికారాన్నీ కేంద్రం తన గుప్పిట్లో పెట్టుకుంది. రాజ్యసభలో సమాచార బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపాలని కోరిన టీఆర్ఎస్, ఆ తర్వాత లోక్‌సభలో మాటమార్చి యూటర్న్ తీసుకుని బీజేపీకి ఓటేసింది. అంటకాగింది. తలొంచింది. ప్రశ్నించడం మానేసింది.

ప్రజాస్వామ్యానికి పట్టుగొమ్మయిన హైదరాబాద్‌లోని ధర్నాచౌక్‌ను రద్దు చేయడం ద్వారా టీఆర్ఎస్ నియంతృత్వ పోకడలను తనంతట తాను బయటపెట్టుకుంది. దీనిపై ప్రజాఉద్యమాలు వెల్లువెత్తి ధర్నాచౌక్ తిరిగి తనగొంతును వినిపిస్తున్నది. తాజాగా టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు రాష్ట్ర రాజధానిలో జరిగిన ఒక సభలో మాట్లాడుతూ "ప్రశ్నించే హక్కు.. ప్రాథమిక లక్షణం" అని వ్యాఖ్యానించారు. మరో అడుగు ముందుకేసి "నాతో ఉంటే దేశభక్తుడు.. లేకుంటే దేశద్రోహి ముద్ర" అనే రీతిలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే సర్కారు వ్యవహరిస్తున్నదని కూడా విమర్శించారు. మంచిదే. ఆశ్చర్యంగా కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ, ప్రజలకు ఊతమిస్తున్న ఆర్టీఐ చట్టం కోరలు పీకేందుకు ఓటేసిన అంశం యిక్కడ గమనార్హం. అయితే టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఈ విషయంలో ఒక్కమాటా మాట్లాడకపోవడం, హుటాహుటిన ప్రత్యేకవిమానంలో తన ఎంపీ జోగినపల్లి సంతోష్‌కుమార్‌ని ఢిల్లీకి పంపి అనుకూలంగా ఓటేయించడం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. ప్రజావ్యతిరేక చట్టాలు, బిల్లుల విషయంలో బీజేపీని పార్లమెంటులో ప్రశ్నించకుండా, పోరాడకుండా ప్రజాస్వామ్యాన్ని ఎలా కాపాడగలు గుతారు? రాష్ట్రాల హక్కులను ఎలా రక్షించగలుగుతారు? బీజేపీ తెచ్చిన ఆర్టీఐ చట్టంలోని నిబంధనలు ప్రజలకు, రాష్ట్ర ప్రభుత్వాలకు ఏవిధంగా నష్టమో సవివరంగా చెబుతూ కేంద్ర సమాచార కమిషన్ మాజీ కమిషనర్ మాడభూషి శ్రీధర్ తెలంగాణ, ఏపీ, ఒడిశా ముఖ్యమంత్రులకు స్వయంగా లేఖలు రాశారు. అయినా ఆయా రాష్ట్రాల సీఎంలకు చీమకుట్టినట్టయినా అనిపించలేదు సరికదా తమ అధికారాలను తామే కేంద్రానికి అప్పగించడంతోపాటు కాశ్మీర్ ప్రజలకు సమాచార హక్కు చట్టమే లేకుండా చేసిన చరిత్ర బీజేపీది, దానికి మద్దతిచ్చిన టీఆర్ఎస్, వైసీపీది కూడా. రాష్ట్రానికి ఆయా సమస్యల పరిష్కారం కోసం నిధులను రాబట్టడంతోపాటు నిజామాబాద్ ప్రజల చిరకాల కోరికయిన పసుపుబోర్డు ఏర్పాటుకు కేంద్రాన్ని నిలదీయడంలో టీఆర్ఎస్ విఫలమైంది. దేశంలో మతసామరస్యాన్ని చెరబడుతూ, యావత్ కాశ్మీర్‌ను ఓపెన్ ఎయిర్ జైల్ చేసిన బీజేపీకి వత్తాసు పలకడం ద్వారా టీఆర్ఎస్ ద్వంద్వ విధానాన్ని పాటిస్తున్నది. ఈ సంగతిని ప్రశ్నించడంలో తెలంగాణ రాష్ట్రాధినేత మిన్నకుండి పోతున్నారు. బీజేపీ వికృత చేష్టలను, చర్యలను ప్రశ్నించడంలో, అడ్డుకోవడంలో టీఆర్ఎస్ పాత్ర అంతంత మాత్రమే... పైపైన తిట్టడం, కీలకాంశాల్లో చేతులు కలపడం, కారు కిందకు నీళ్లు రావడం ఖాయమని రాజ కీయ విశ్లేషకులే సెలవిస్తున్న సంగతి పరిశీలనలో ఉండాలి సుమా..!

## ముంచుకొస్తున్న ప్రమాదం

రోడ్డు ప్రమాదాలను అరికట్టే పేరుతో మోడీ సర్కార్ ప్రజలను మరింత అగాధంలోకి నెట్టేయబోతున్నది. ఇటీవల ఆమోదించిన మోటారు వాహన చట్ట సవరణ(ఎమ్‌వీ యాక్టు) బిల్లు సెప్టెంబర్ నుంచి అమలులోకి రాబోతుంది. దీనివల్ల నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై భారీగానే వడ్డన పడుతుంది. ఈ బిల్లు కోసం నాలుగేండ్లుగా కాషాయ ప్రభుత్వం పడుతున్న తాపత్రయం వెనుక రహస్యం ఏమిటన్న సందేహాలే ఇప్పుడు పటాపంచలయ్యాయి. భద్రత, సౌలభ్యం అంటూ రవాణా వ్యవస్థల్లో ప్రయివేటు శక్తులు, వ్యక్తులకు లబ్ది చేకూర్చేందుకు వాహన చట్ట సవరణ బిల్లును తెచ్చింది. బిల్లులో పేర్కొన్న సవరణలపై చాలా రాష్ట్రాలు అభ్యంతరం తెలిపాయి. ఇది తమ హక్కులను కాలరాయడమేనని స్పష్టం చేశాయి. కార్మిక సంఘాలు కూడా బిల్లును తీవ్రంగా వ్యతిరేకించాయి. కార్మికుల ఉపాధిని దెబ్బతీసే రీతిలో ఈ బిల్లును ఒప్పుకోబోమని తెగేసి చెప్పాయి. అయినా, వారి మాటను వినేందుకు మోడీ సర్కార్ సిద్ధం కాకపోవడం గమనార్హం. కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న విధానాలను, కార్పొరేట్లు, ప్రయివేటు సంస్థలకు రూట్లను అప్పగించడం వంటి వాటిని బిల్లులో నుంచి తొలగించేందుకు ససేమిరా అంటోంది. కేంద్రమంత్రి గడ్కరీ చెప్పినట్టు ఈ బిల్లుతో 2020 నాటికి ప్రమాదాలను సగానికి సగం తగ్గించడం మాట అటుంచి రవాణారంగాన్ని ప్రయివేటు చేతుల్లో కట్టబెట్టడం ఖాయం. లోక్‌సభలో పూర్తి మెజారిటీ, వివిధ పార్టీలను చీల్చి రాజ్యసభలో పెంచుకున్న బలంతో చాలా బిల్లులను మోడీ ప్రభుత్వం ఆమోదింపజేసుకుంది. ఎమ్‌వీ చట్ట సవరణ బిల్లు కూడా అందులో భాగమే. మోడీ సర్కార్ అధికారంలోకి వచ్చినకొత్తలోనే మోటారు వాహన చట్టం-2016ను లోక్‌సభలో ప్రవేశపెట్టేందుకు సిద్ధమైంది. 2014లో రోడ్డు రవాణా, భద్రతా బిల్లు ఉండగా,, దానిపై వ్యతిరేకత రావడంతో పేరు మార్చి మోటారు వాహన చట్ట సవరణ బిల్లు-2016తో ముందుకొచ్చింది కేంద్రం. వాస్తవానికి 2014లోని బిల్లుకూ, 2016లోని బిల్లుకూ పెద్దగా తేడా లేదన్నది కార్మికసంఘాలు వాదిస్తూ వస్తున్నాయి. తర్వాత ఆయా రాష్ట్రాల సూచనలతో కొన్ని సెక్షన్లలో సవరణలు చేసినట్టు చెప్పినా బిల్లు కాపీని బహిర్గతం చేయలేదు.

సూర్య



# నాగాచారి కుటుంబానికి దారేది

## తీవ్ర ఇబ్బందుల్లో నాగాచారీ కుటుంబము

## పరిసరాల ప్రజలు

## గ్రామపంచాయతీ వారు న్యాయం చేయాలి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : గోడకొండ్ల గ్రామపంచాయతీ ఊరే యాదయ్య గార్డెన్ ఎదురుగా ఉన్న పగడోజు నాగాచారి కుటుంబ సభ్యులు రోడ్డు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో దరఖాస్తు చేసుకున్నామని, దానిపైన వాళ్ల ఎలాంటి చర్య తీసుకోలేదని వారు అన్నారు. తమ బాదను గ్రామపంచాయతీ సర్పంచ్, సెక్రటరీ అర్థం చేసుకొని తమకు న్యాయం చేయాలని వారు కోరారు. పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడంతో క్రిమి కీటకాలు వస్తాయని, ఇంట్లో చిన్నపిల్లలు ఉన్నారని, మాకు రక్షణ లేకుండా పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే కల్పించుకొని తమ గల్లీలో రోడ్ సౌకర్యము ఏర్పాటు చేయాలని వారు కోరారు.

# తుంగతుర్తి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు

# తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఎర్రపహాడ్, దిర్శనపల్లి గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి,సర్పంచ్ గుర్రం సత్యనారాయణల ఆధ్వర్యంలో తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మందుల సామేల్‌ను కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చి ఘనంగా షాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గ్రామాలలో నెలకొని ఉన్న సమస్యలను వివరించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని శాసన సభ్యులు సామేల్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు లింగాల రామచంద్రయ్య, పాండవుల లింగన్న ఎర్రపహాడ్ నాయకులు జలగం యోగానందం, పసుల వెంకన్న, లింగయ్య, లింగాల సత్తయ్య, పసుల సుధాకర్, అనంతుల వెంకన్న, చిర్ర శ్రీనాథ్,ముత్యం రవి, పసుల రవి, లింగాల పద్మా రాములు గౌడ్, లింగాల సతీష్,అవిలేని రాజు రెడ్డి, ఎం.జనార్ధన్, ఇరుగు శ్రీను, లక్ష్మణ్, దిర్శనపల్లి నాయకులు గుర్రం సంపత్ రెడ్డి, గంట నరేష్, రామకృష్ణ, మధుకర్, అశోక్, మల్సూర్, వెంకన్న, పెద్ద మల్సూర్, మధుసూదన్, జలంధర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సోమ్లా, నరేష్, పరుశురాం, మండల కేంద్రానికి చెందిన ఎన్ఎస్‌యుఐ మండల కోఆర్డినేటర్ మరికంటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.


# ఆరోగ్యశ్రీ సాయం పెంపుపై హర్షం



వలిగొండ, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్ర మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, ఆరోగ్యశ్రీ పై 5 లక్షల సహాయం నుండి 10 లక్షలకు పెంచడంపై మండల పరిధిలోని వెలువర్తి గ్రామా మాజీ సర్పంచ్ మల్లం శ్రీనివాస్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలలో 2 గ్యారెంటీ పథకాలైన రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే రాష్ట్రంలోని మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత ఆర్టీసీ ప్రయాణం పథకాన్ని అమలు చేయడంతో మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలోని పేదలందరికీ వైద్య సదుపాయం కొరకు ఆరోగ్యశ్రీ బడ్జెట్ ను పెంచడం వలన పేద ప్రజలకు ఆరోగ్యం పట్ల భరోసా కలిగిందని ఆయన అన్నారు. మరో 4 గ్యారెంటీ పథకాలను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలోనే అమలు పరుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# అక్రమ కేసులు

# ఎత్తి వేయాలని ఆర్జీ



నాగారం, మేజర్‌న్యూస్ః నాగారం మండలం ఈటూర్ గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు పేరాల గోపి తనపై నమోదు చేసిన అక్రమ కేసులు అన్నింటినీ ఎత్తి వేయాలని ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఉద్యమ కారుడు గోపి మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న తనపై కేసులన్నీ ఎత్తివేసి తనకి న్యాయం చేయాలని శుక్రవారం మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజా భవన్ లో నిర్వహించిన ప్రజా భవన్ లో కోరారు.

# ఘనంగా సర్దార్

# వల్లభాయ్ పటేల్ వర్ధంతి



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ః మండల కేంద్రంలో ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతిని శుక్రవారం రైతు సంఘం మండల ప్రతినిధి చామల వెంకట రమణారెడ్డి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రామగిరి గ్రామ ఉప సర్పంచ్ ఆకుల శ్రీనివాస్ సిరిపంగి రాములు, లయన్స్ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ బుడిగె శ్రీనివాస్, కార్యదర్శి బుచ్చ అంజనేయులు, చిత్తలూరి శ్రీనివాస్ లోడే సత్తయ్య పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం

# నూతన కమిటీ ఎన్నిక

మోత్కూర్, మేజర్‌న్యూస్ ః మోత్కూర్ మున్సిపాలిటీ పద్మశాలి సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నట్లు చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మీనర్సయ్య తెలిపారు. గౌరవ అధ్యక్షులుగా ఎలగందుల సత్యనారాయణ, అధ్యక్షులుగా కూరపాటి రాములు, ప్రధాన కార్యదర్శిగా వంగరి రాములు, ఉపాధ్యక్షులుగా పసునూరి యాదయ్య, కోశాధికారిగా నోముల రమేష్, కమిటీ సభ్యులుగా పసునూరి రమేష్, గుర్రం చంద్రశేఖర్, పోచం రాజు, ముషం సంతోషం, ముషం సోమేశ్వరి, తాటి కరుణాకర్, జలది సత్యనారాయణ, జోగు రామచంద్రయ్య, బిరుదు శ్రీను, చందం శ్రీనివాస్, ఏళ్ల వెంకటేశ్వర్లును ఎన్నుకున్నట్లు ప్రకటించారు.



ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం అధ్యక్షులు జల్ది రాములు, మాజీ అధ్యక్షులు పెండం శ్రీను, కార్యదర్శి గంగుల నర్సయ్య, పసునూరి నారాయణ, గుండు శ్రీను, వంగరి జానయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయికి

# ఎంపికైన షైన్ విద్యార్థులు




చండూరు, మేజర్‌న్యూస్ః కోదాడ పట్టణంలో జరిగిన జిల్లా స్థాయి రైఫిల్ షూటింగ్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి స్థానిక సన్ షైన్ పాఠశాల విద్యార్థులు బి. చైతన్య, బి.లలిత్ కుమార్ ఇద్దరు రాష్ట్ర స్థాయి రైఫిల్ షూటింగ్ కు ఎంపికైన సందర్భంగా విద్యార్థులను, వారికి అత్యుత్తమ శిక్షణ అందించిన శిక్షకులు నాని, అన్వేక్, ప్రవీణ్ లను పాఠశాల కరెస్పాండెంట్ కోడి వెంకన్న ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైఫిల్ షూటింగ్ శిక్షణ ద్వార విద్యార్థులలో ఏకాగ్రత పెరుగుతుందని తద్వారా చదువులలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి తల్లి దండ్రు లకు, పాఠశాలకు మంచి పేరు తీసుకు రావచ్చని అన్నారు. కార్యక్రమంలో కోడి సుష్మ, ప్రిన్సిపాల్ రవికాంత్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దేవుని మొక్కుబడి తీర్చిన మహిళలు



హాలియా, మేజర్‌న్యూస్ : నాగార్జునసాగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన కుందూరు జయవీర్ అధిక మెజారిటీతో గెలిస్తే ఎర్రవరం వస్తాం అని మొక్కుకున్న అనుముల గ్రామ 9వ వార్డు మహిళలు. కోరుకున్న కోరిక ఫలించి జయవీర్ భారీ మెజారిటీతో గెలిచిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, మజ్జిగపు అశోక్ రెడ్డి, తక్కేళ్లపల్లి సైదులు (డీలర్) ఆధ్వర్యంలో ఎర్రవరం బాల ఉగ్రనరసింహ దేవాలయానికి మొక్కుబడి తీర్చుకోవడానికి 30 మంది 9వ వార్డు మహిళలు వెళ్తున్నారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు మహిళలు, డీలర్ సైదులు, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎడవెల్లి రంజిత్, గంపల సత్యనారి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ సింగారపు నగేష్, పోలె మధుసూదన్, సింగారపు కోటేష్, శ్రీనయ్య, తక్కేళ్లపల్లి సైదులు(బోర్రీ), పోలె లింగయ్య, నరేష్, పిల్లి మహేష్, రాంబాబు, పాపయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.